## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

RNI NO:APTEL16151

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 | సంచిక :163 | శనివారం, జనవరి 11, 2025 | ఎడిటర్: వేణుగోపాల్‌రెడ్డి | పేజీలు : 8 | వెల: రూ.2


# ఇప్పుడిప్పుడే విశ్వాసం పెరుగుతోంది

**అమరావతి అభివృద్ధి చెంది ఉంటే... రాష్ట్రానికి పెట్టుబడులు వస్తున్నాయి**

**వైసీపీ పాలనలో నిర్మాణ రంగం కుదేలు.. ఆదుకొని మళ్లీ అభివృద్ధిలోకి తెస్తాం**

**అందరూ మెచ్చుకొనేలా నూతన పాలసీ.. జాప్యం చేస్తే ఆటోమేటిక్‌గా అనుమతుల మంజూరు**

**ఆలస్యం చేసిన అధికారులపై చర్యలు తీసుకుంటాం.. ఉచిత ఇసుక విధానంతో నిర్మాణ రంగానికి ఊతం**

**బిల్డర్లూ తప్పులు చేయొద్దు.. అడ్డదారుల్లో పోవద్దు.. నరెడ్కో ప్రాపర్టీ షోలో సీఎం చంద్రబాబు వ్యాఖ్యలు**



గుంటూరు, జనవరి 10 : రాష్ట్రంలో గత ఐదేళ్ల వైసీపీ పాలనలో నిర్మాణ రంగం అధ్వానంగా తయారైందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఈ రంగానికి పెద్ద బూస్టప్ అవసరమని తెలిపారు. పడకేసిన నిర్మాణ రంగాన్ని ఆదుకొని, మళ్లీ పైకి తీసుకొస్తామని ప్రకటించారు. శుక్రవారం గుంటూరులోని చేబ్రోలు హనుమయ్య కంపెనీ ప్రాంగణంలో నేషనల్ రియల్ ఎస్టేట్ డెవల్‌పమెంట్ కౌన్సిల్(నరెడ్కో) క్యాపిటల్ జోన్ 12వ ప్రాపర్టీ షోను ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించి, ప్రసంగించారు. 'ఎన్నికల సమయానికి రాష్ట్రంలో సమస్యలు విలయతాండవం చేస్తున్నాయి. అన్ని రంగాలు పతానవస్థకు చేరుకొన్నాయి. ఎటు చూసినా విధ్వంసం, అంధకారమే. ప్రజలు మమ్మల్ని నమ్మి 93శాతం మంది అభ్యర్థులను గెలిపించారు. ఆ నమ్మకాన్ని నిలుపుకొంటూ రాష్ట్ర పునర్నిర్మాణాన్ని ప్రారంభించాం. రెండు రోజుల క్రితమే ప్రధాని మోదీ విశాఖకు వచ్చి రూ.2.08 లక్షల కోట్ల విలువైన అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఇప్పుడిప్పుడే పెట్టుబడులు వస్తున్నాయి.. విశ్వాసం

(మిగతా 2వ పేజీలో)



# కలెక్టర్లూ.. మారండి!

**ఇష్టం లేకుంటే చెప్పండి.. వేరేచోటకు పోస్టింగ్.. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవు**

- ఈ నెల 26 నుంచి 4 ప్రతిష్ఠాత్మక పథకాలు
- 24 లోగా గ్రామ సభలను నిర్వహించాలి
- అర్హులందరికీ 'రైతు భరోసా' సొమ్ము ఇవ్వండి
- భూమిలేని కూలీలకు 'ఆత్మీయ భరోసా'
- ముందుగా అత్యంత పేదలకు ఇందిరమ్మ ఇళ్లు
- కలెక్టర్ల సదస్సులో సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు
- 26 తర్వాత ఆకస్మిక తనిఖీలు చేస్తానని వెల్లడి

హైదరాబాద్, జనవరి 10 : జిల్లాల కలెక్టర్ల పనితీరుపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేశారు. కొంతమంది కలెక్టర్లు క్షేత్రస్థాయికి వెళ్లడంలేదని, ఆఫీసుల్లోనే కూర్చుని పని చేయాలనుకుంటున్నారని తప్పుబట్టారు. ఇది మంచి పద్ధతి కాదని, వారు మారాలని, ఇక నుంచైనా క్షేత్రస్థాయికి వెళ్లాలని సూచించారు. ఐఏఎస్ అధికారి జిల్లా కలెక్టర్‌గా పనిచేయడం ఓ మధురానుభూతి అని చెప్పారు. "ఒకవేళ ఎవరికైనా కలెక్టర్‌గా పనిచేయడం ఇష్టం లేకపోతే చెప్పండి.. వేరేచోట పోస్టింగ్ ఇస్తా" అని అన్నారు. శుక్రవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో సచివాలయంలో ముఖ్యమంత్రి సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్లకు ప్రత్యేకంగా కొన్ని సూచనలు చేశారు. "గతంలో ఉమ్మడి జిల్లాలుగా ఉన్నప్పుడు ఒక జిల్లాకు వెళ్లాలన్నా, ఏదైనా తండాలు, మారుమూల ప్రాంతాలకు వెళ్లి రావాలన్నా కనీసం రెండు రోజుల సమయం పట్టేది. ఇప్పుడు ఆ సమస్య లేదు..

(మిగతా 2వ పేజీలో)



# బాబోయ్ సంక్రాంతి.. బస్ టికెట్ ధర రూ.5 వేలకు పైమాటే

హైదరాబాద్ : సంక్రాంతికి పండుగ కోసం పట్నం నుంచి పల్లెబాట పట్టిన ప్రయాణికులకు ప్రైవేట్ ట్రావెల్స్ ఝలక్ ఇస్తున్నాయి. ప్రయాణికుల జేబుకు చిల్లు పెడుతున్నాయి. నిబంధనలకు విరుద్దంగా టికెట్ ధరల్ని అమాంతం పెంచి సొమ్ము చేసుకుంటున్నాయి. ప్రైవేట్ ట్రావెల్స్ యాజమాన్యాలు ఇష్టారీతిన టికెట్ ఛార్జీలు పెంచినా రవాణా శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారుని ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పండుగ వేళ ప్రైవేట్ ట్రావెల్స్ యాజమాన్యాలు ఆర్టీసీ బస్సుల కంటే రెండు నుంచి మూడుంతలు అదనంగా వసూలు చేస్తున్నాయి. దీంతో అడ్డగోలుగా పెంచిన ఛార్జీలతో హైదరాబాద్ నుంచి విశాఖపట్నం వెళ్లే ప్రయాణికులు ఒక్కో కుటుంబం

(మిగతా 2వ పేజీలో)

# మరిన్ని పిచ్చి కేసులతో వేధిస్తారు: బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్

- నాయకుల ఆత్మస్థైర్యం దెబ్బతీయాలని రేవంత్ చూస్తున్నారు
- అయినా ప్రజా సమస్యలపైనే దృష్టి పెట్టాలి
- పార్టీ నాయకులకు మాజీ సీఎం ఉద్బోధ
- కేసీఆర్‌తో కేటీఆర్, హరీశ్‌రావు భేటీ
- ఏసీబీ విచారణ తీరుపై వివరించిన కేటీఆర్



హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం పసలేని కేసులు నమోదు చేసి, పార్టీ నేతలను ఇబ్బందులకు గురి చేసినా ప్రజా సమస్యలను ఎత్తి చూపడంపైనే దృష్టి కేంద్రీకరించాలని బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు పార్టీ నేతలను ఆదేశించారు. 'ఫార్ములా ఈ%-% రేస్'కేసులో ఏసీబీ విచారణకు హాజరైన పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు శుక్రవారం కేసీఆర్‌తో భేటీ అయ్యారు. గురువారం ఏసీబీ విచారణ అనంతరం నందినగర్ నివాసానికి వెళ్లిన కేటీఆర్, శుక్రవారం తన భార్యతో కలసి ఎర్రవల్లి నివాసానికి వెళ్లారు. మాజీ మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్, మరో నేత కార్తీక్‌రెడ్డి కూడా కేసీఆర్‌తో జరిగిన ఈ భేటీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏసీబీ విచారణలో అధికారులు అడిగిన ప్రశ్నలు, తాను ఇచ్చిన

(మిగతా 2వ పేజీలో)

# బెనిఫిట్ షోలు రద్దంటూ.. ప్రత్యేక షోలకు పర్మిషన్లు ఎందుకు?: తెలంగాణ హైకోర్టు




# జేఈఈ మెయిన్ పరీక్ష కేంద్రాలు వెల్లడి



- వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచిన ఎన్‌టీఏ...
- రిజిస్ట్రేషన్ నంబర్‌తో లాగిన్ అయ్యి తెలుసుకోవచ్చు
- 22 నుంచి 30వ తేదీ వరకు మెయిన్ మొదటి సెషన్ పరీక్షలు

# కలెక్టర్లూ.. మారండి!



ఏ జిల్లాలోని ఏ మారుమూల ప్రాంతానికి వెళ్లి రావాలన్నా రెండు, మూడు గంటల్లో తిరిగి వచ్చే అవకాశాలున్నాయి. కలెక్టర్లు అందరూ జిల్లాల్లో పర్యటనలు చేయాలి. క్షేత్రస్థాయికి వెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేలా చర్యలు తీసుకోవాలి. మీరు మంచి పేరు తెచ్చుకుని, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలి. ప్రభుత్వానికి పూర్తిస్థాయిలో సహకరించాలి" అని సీఎం రేవంత్ అన్నారు. మహిళా ఐఏఎసలతోపాటు ఐపీఎస్ అధికారులు కూడా నెలలో ఒక్కసారైనా బాలికల హాస్టళ్లను సందర్శించాలని, అక్కడే రాత్రి బస చేసి.. విద్యార్థుల అవసరాలను, సమస్యలను తెలుసుకుని పరిష్కరించాలని సూచించారు. వారి సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలు, పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేది కలెక్టర్లేనని, వారి పనితీరే ప్రభుత్వ పనితీరుకు కొలమానం అవుతుందని అన్నారు. ఎప్పటికప్పుడు తమ పనితీరును మెరుగుపరచుకోవాలని సూచించారు. ఇటీవల కులగణన సర్వేను విజయవంతంగా పూర్తి చేశారంటూ అన్ని జిల్లాల కలెక్టర్లను అభినందించారు.

**26 నుంచి ఆ నాలుగు పథకాలు..**

భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు అయినందున.. ఈ నెల 26న జరిగే గణతంత్ర వేడుకలకు అత్యంత ప్రాధాన్యం ఉందని సీఎం రేవంత్ అన్నారు. ఆరోజు రాష్ట్ర ప్రభుత్వం.. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఇళ్లు వంటి నాలుగు ప్రతిష్ఠాత్మకమైన పథకాలను ప్రారంభించబోతున్నట్లు తెలిపారు. కలెక్టర్లు ఈ నెల 15లోగా ఈ పథకాల అమలుకు కావాల్సిన సన్నాహకాలను పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రుల సారథ్యంలో అన్ని జిల్లాల్లో నోడల్ అధికారులతో సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలని, 24వ తేదీలోగా గ్రామ సభలు పూర్తి చేయాలని అన్నారు. ఈ నెల 26 తర్వాత తాను జిల్లాలో పర్యటిస్తానన్నారు. ఆకస్మిక తనిఖీలు చేస్తానని, ప్రభుత్వ వ్యవస్థలో ఎక్కడ నిర్లక్ష్యం కనిపించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. క్షేత్ర స్థాయి అధికారులను కూడా అప్రమత్తం చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. పేదల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి తమ ప్రభుత్వానికి రెండు కళ్ల లాంటివని సీఎం పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం పేదల కోసం పని చేస్తుందనే విశ్వాసం కల్పించాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్లపైనే ఉందన్నారు. ఈ నెల 26న ప్రారంభించనున్న నాలుగు పథకాల అమలుకు రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో గ్రామ సభలు, మునిసిపాలిటీలు, కార్పొరేషన్లలో వార్డు సభలను నిర్వహించాలని అన్నారు. ఈ పథకాల లబ్ధిదారుల ఎంపిక కోసం సేకరించిన వివరాలు, తయారు చేసిన జాబితాలను గ్రామ సభల్లోనే వెల్లడించాలన్నారు.

**అలాంటి పొరపాటు జరగొద్దు..**

గతంలో రైతుబంధు పేరిట భారీ ఎత్తున ప్రజాధనం దుర్వినియోగం అయిందని, గత ప్రభుత్వం వ్యవసాయ యోగ్యం కాని భూములకు పంట పెట్టుబడి సాయం అందించిందని సీఎం రేవంత్ అన్నారు. ఈసారి అలాంటి పొరపాటు జరగకూడదని హెచ్చరించారు. అర్హులైన రైతులందరికీ రైతు భరోసా సొమ్మును చెల్లించాలని, అదే సమయంలో అనర్హులు ఒక్కరు కూడా లబ్ధి పొందకుండా చూడాలని అన్నారు. ప్రతి జిల్లాకు, మండలానికి ఓ నోడల్ అధికారిని నియమించాలని, అధికారుల బృందాలు క్షేత్ర స్థాయికి వెళ్లి అనర్హులను గుర్తించాలని ఆదేశించారు. వ్యవసాయ యోగ్యమైన భూములన్నింటికీ రైతు భరోసా సొమ్మును చెల్లించాలని, వ్యవసాయానికి అక్కరకురాని భూములను గుర్తించి, వాటిని మాత్రమే ఈ పథకం నుంచి మినహాయించాలని అన్నారు. రియల్ ఎస్టేట్ భూములు, లే-అవుట్ భూములు, నాలా కన్వర్షన్ అయిన భూములు, మైనింగ్ భూములు, గోదాములు, ఫంక్షన్ హాళ్లు నిర్మించిన భూములు, వివిధ ప్రాజెక్టులకు, అభివృద్ధి పనులకు ప్రభుత్వం సేకరించిన భూములు ఈ అనర్హత జాబితాలోకి వస్తాయని వివరించారు. గ్రామ పంచాయతీలు, మునిసిపాలిటీల రెవెన్యూ రికార్డులు, డీటీసీపీ లే-అవుట్ రికార్డులు, సంబంధిత విభాగాల రికార్డుల్లో ఉన్న వివరాల ఆధారంగా ఈ జాబితాలను తయారు చేయాలన్నారు. విలేజ్ మ్యాప్‌లతో పాటు అధికారులు క్షేత్ర స్థాయికి వెళ్లి వీటిని ధ్రువీకరించుకుని, వీటిని గ్రామ సభలో ప్రచురించాలని చెప్పారు. రైతులు ఎలాంటి అనుమానాలు, అపోహలకు గురికావొద్దని, పంట వేసినా.. వేయకున్నా.. వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరానికీ రైతు భరోసా అందుతుందని స్పష్టం చేశారు.

**20 రోజులు ఉపాధి పనులు చేస్తేనే..**

భూమి లేని నిరుపేద, ఉపాధి కూలీ కుటుంబాలను ఆదుకునేందుకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని ప్రారంభించినట్లు సీఎం రేవంత్ చెప్పారు. ఆ కుటుంబానికి ఏడాదికి రూ.12 వేల నగదు సాయం అందిస్తామన్నారు. ఏడాదిలో కనీసం 20 రోజులు ఉపాధి హామీ పనులు చేసిన భూమి లేని కుటుంబాలకు ఈ పథకం వర్తిస్తుందని చెప్పారు. ఇక కొత్త రేషన్ కార్డులను.. గతంలో ఉన్న అర్హత నిబంధనల ప్రకారమే జారీ చేస్తామన్నారు. ఒకే వ్యక్తికి వేర్వేరు ప్రాంతాల్లో రేషన్ కార్డులు ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో 'వన్ రేషన్- వన్ స్టేట్' విధానాన్ని తీసుకురాబోతున్నామని చెప్పారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల లబ్ధిదారుల జాబితాలను కూడా గ్రామ సభల్లో వెల్లడించాలన్నారు. ఇక ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా గూడు లేని నిరుపేదలకు ఇళ్లను నిర్మించి ఇవ్వాలనేది తమ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఇప్పటికే ఇందిరమ్మ యాప్ ద్వారా గుర్తించిన 18.32 లక్షల మంది వివరాలను జిల్లాలకు పంపించామన్నారు. అందులో అత్యంత నిరుపేదలుగా గుర్తించిన వారికి మొదటి ప్రాధాన్యమివ్వాలని చెప్పారు. తొలి విడతలో నియోజకవర్గానికి 3500 ఇళ్లను మంజూరు చేశామని, ఇందిరమ్మ ఇళ్లకు అరు?లైన వారి జాబితాలను వెంటనే సిద్ధం చేయాలని సూచించారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రుల ఆమోదంతో ఈ అర్హుల జాబితాను గ్రామసభల్లో ప్రచురించాలన్నారు. సదస్సులో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, అధికారులు పాల్గొన్నారు.

# జేఈఈ మెయిన్ పరీక్ష కేంద్రాలు వెల్లడి

**వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచిన ఎన్‌టీఏ...**

**రిజిస్ట్రేషన్ నంబర్‌తో లాగిన్ అయ్యి తెలుసుకోవచ్చు**

**22 నుంచి 30వ తేదీ వరకు మెయిన్ మొదటి సెషన్ పరీక్షలు**



హైదరాబాద్: ఈ నెల 22 నుంచి జరిగే జేఈఈ మెయిన్ మొదటి విడత పరీక్షలకు సంబంధించిన పరీక్ష కేంద్రాల వివరాలను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) శుక్రవారం వెల్లడించింది. విద్యార్థులకు ఏ షిఫ్ట్, ఏ కేంద్రంలో, ఎన్ని గంటలకు పరీక్ష ఉంటుందనే వివరాలను వెబ్‌సైట్‌లో ఉంచింది. జేఈఈకి ఈ తరహా ముందస్తు సమాచారం ఇవ్వడం ఇదే మొదటిసారి. నోటిఫికేషన్ సమయంలో జేఈఈ పరీక్ష తేదీలను మాత్రమే ప్రకటించింది. తాజాగా పరీక్ష కేంద్రం వివరాలు తెలియజేయడంతో విద్యార్థులు ముందుగానే అవసరమైన ఏర్పాట్లు చేసుకునే వీలు కలిగింది. పరీక్ష కేంద్రం సమాచారం తెలుసుకునేందుకు జేఈఈ మెయిన్-2025 వెబ్‌సైట్‌లో లాగిన్ కావాలని శుక్రవారం ఒక ప్రకటనలో సూచించింది. జేఈఈ మెయిన్ తొలి విడతకు సంబంధించి పేపర్%-%1 పరీక్షలు 22 నుంచి 29 వరకు జరుగుతాయి. బీటెక్‌లో ప్రవేశాలకు ఈ పరీక్షలు నిర్వహిస్తున్నారు. 30వ తేదీన పేపర్-2ఎ (బీఆర్క్), పేపర్-2బీ (బీ ప్లానింగ్, బీఆర్క్ మరియు బీ ప్లానింగ్) పరీక్షలు ఉంటాయి. గత రెండేళ్ల మాదిరిగానే ఈసారి ప్రశ్నపత్రాల్లో రెండు సెక్షన్లు ఉంటాయి. సెక్షన్ బీలో ఈసారి 5 ప్రశ్నలు ఇస్తారని ఎన్‌టీఏ తెలిపింది. గత మూడేళ్ల మాదిరి ఈసారి చాయిస్ ఉండదు. రెండు సెక్షన్లలో కూడా మైనస్ మార్కులు ఉంటాయి. సరైన సమాధానానికి 4 మార్కులు, తప్పుడు సమాధానానికి మైనస్ వన్ మార్కు ఉంటుంది. స్కో ర్ కోసం తొలుత గణితం, ఆ తర్వాత భౌతికశాస్త్రం, రసాయనశాస్త్రం విభాగంలో సాధించిన మార్కులను పరిగణనలోకి తీసుకుంటారు.

# పండుగ ముందు పెను విషాదం

**ఒకేరోజు వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో 17 మంది మృతి**

**బతుకుదెరువుకు వెళ్తూ ఐదుగురు కూలీల మృతి**

**పుట్టినరోజు నాడే ఓ యువకుడు దుర్మరణం**

**భార్య కళ్లెదుటే విగత జీవిగా మారిన భర్త**

**కుటుంబాల్లో విషాదం నింపిన ప్రయాణాలు**

రాష్ట్రంలో శుక్రవారం ఒక్కరోజే వేర్వేరు జిల్లాల్లో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో 17 మంది మరణించారు. పొట్ట చేతపట్టుకొని బతుకుదెరువు కోసం బయలుదేరిన కూలీలు గమ్యం చేరకముందే అనంతలోకాలకు చేరుకున్నారు. పుట్టినరోజు వేడుకలు జరుపుకొని సోదరుడితో తిరిగి వస్తుండగా జరిగిన ప్రమాదంలో ఆ ఇద్దరు యువకులు మరణించగా.. స్కూటీపై వెళ్తున్న భార్యాభర్తలను లారీ ఢీకొనటంతో భార్య కళ్లెదుటే భర్త దుర్మరణం చెందాడు. రెండు బైకులు ఎదురెదురుగా ఢీకొన్న ఘటనలో ముగ్గురు యువకులు చనిపోయారు. దీంతో మృతుల కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొన్నది.

**ఐదుగురు వలస కూలీలు దుర్మరణం**

రోడ్డుపై ఆగి ఉన్న లారీని ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొట్టిన ప్రమాదంలో బస్సు డ్రైవర్ సహా ఐదుగురు మృతిచెందారు. 15 మంది గాయపడ్డారు. సూర్యాపేట జిల్లా చివ్వెంల మండలం ఐలాపురం సమీపంలో శుక్రవారం తెల్లవారుజామున ఈ ప్రమాదం జరిగింది. ఒడిశాకు చెందిన 32 మంది వలస కూలీలు ఛత్తీస్‌గఢ్‌కు చెందిన గుప్త ట్రావెల్స్ బస్సులో హైదరాబాద్‌కు గురువారం సాయంత్రం 4 గంటలకు బయలు దేరారు. ఐలాపురం గ్రామ శివారులో ఆంధ్రప్రదేశ్‌లోని కొవ్వూరు నుంచి సంగారెడ్డికి వెళ్తున్న ఇసుక లారీ టైరు పంక్చర్ కావడంతో పక్కకు నిలిపారు. ఆ లారీని ట్రావెల్స్ బస్సు వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బస్సు డ్రైవర్ గరడ సునీల్ (40), ఒడిశాకు చెందిన కూలీలు రూపు హరిజన్ (51), సుల హరిజన్ (46), సునమని హరిజన్ (61) అక్కడికక్కడే మృతిచెందగా, ప్రత్యూష్ ప్రభాత్ హరిజన్ (17) ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చనిపోయాడు. గాయపడ్డవారిలో నలుగురి పరిస్థితి విషమంగా ఉంది. సంఘటన స్థలాన్ని జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్ పరిశీలించారు. బస్సు ఢీకొట్టిన వేగానికి మృతదేహాలు గుర్తుపట్టలేనంతగా ఛిద్రమైపోయాయి.

**జన్మదినం రోజే మృత్యు ఒడిలోకి..**

పెద్దపల్లి మండలం రంగాపూర్ శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో అదే మండలం అప్పన్నపేట గ్రామానికి చెందిన అనవేన అభిలాష్ (19), కాల్వ శ్రీరాంపూర్ మండలం మంగపేటకు చెందిన చుంచు రాజ్‌కుమార్ (20) మరణించారు. వీరిద్దరూ అక్కాచెల్లెళ్ల కొడుకులు. చుంచు రాజ్‌కుమార్ జన్మదినం కావడంతో అప్పన్నపేటలోని అభిలాష్‌తో కలిసి బైక్‌పై గుండారంలోని స్నేహితుల వద్దకు వెళ్లారు. అక్కడ వేడుక చేసుకొని తిరిగి వస్తుండగా రంగాపూర్ శివారులో ట్రాన్స్‌కోకు చెందిన బొలేరో వాహనాన్ని బైక్‌తో బలంగా ఢీ కొట్టారు. ఈ ప్రమాదంలో అభిలాష్ అక్కడికక్కడే మరణించగా, రాజ్‌కుమార్‌ను కరీంనగర్ తరలిస్తుండగా మార్గమధ్యంలో మరణించాడు. జగిత్యాల %-% ధర్మపురి జాతీయ రహదారిపై తక్కళ్లపల్లి శివారులో రెండు ద్విచక్రవాహనాలు ఎదురెదురుగా ఢీకొనడంతో జగిత్యాల రూరల్ మండలం జాబితాపూర్ గ్రామానికి చెందిన బూతగడ్డ అరవింద్ (21), బత్తుల సాయి (22), మేడిపల్లి మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన దయ్యాల వంశీ (22) దుర్మరణం చెందారు. వంశీ 15 రోజుల క్రితమే దుబాయ్ నుంచి స్వగ్రామానికి వచ్చాడు.

**మనుమడి బారసాలకు వెళ్లి వస్తూ..**

మనుమడి బారసాల వేడుకలు జరుపుకొని తిరిగి వస్తుండగా జరిగిన ప్రమాదంలో ఇద్దరు మరణించగా, ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. జనగామ %-% సూర్యాపేట రహదారిపై కొడకండ్ల మండలం మైదంచెరువు తండ వద్ద గురువారం అర్ధరాత్రి ఈ ప్రమాదం జరిగింది. నాగారం మండలం ఈటూరుకు చెందిన పేరాల వెంకన్నలక్ష్మి దంపతుల కుమారుడైన యుగంధర్‌కు కుమారుడు జన్మించగా గురువారం దేవరుప్పుల మండలం కడవెండి గ్రామంలో బారసాల వేడుక జరిగింది. ఈ వేడుకకు వెంకన్న కుటుంబసభ్యులు, బంధువులంతా తుఫాన్ వాహనంలో వెళ్లారు. వేడుకల అనంతరం అదే వాహనంలో రాత్రి ఈటూరుకు తిరిగి వస్తుండగా మైదంచెరువు తండా శివారులో జాతీయ రహదారిపై నిలిపి ఉన్న డీసీఎం వాహనాన్ని తుఫాన్ వాహనం ఢీకొట్టింది. ఈ ఘటనలో పేరాల వెంకన్న (45) అతని తమ్ముడి భార్య పేరాల జ్యోతి (35) అక్కడికక్కడే మృతిచెందారు. తీవ్రంగా గాయపడ్డ పేరాల ఊషయ్య, పేరాల లక్ష్మి, వంగూరి నర్సమ్మ, పేరాల లావణ్య, ఉప్పలమ్మ, ముత్యాలును జనగామ జిల్లా ఆసుపత్రికి తరలించారు. పేరాల లక్ష్మి, పేరాల ఊషయ్య పరిస్థితి విషమంగా ఉండటంతో వరంగల్ ఎంజీఎంకు తరలించారు.

# ఇప్పుడిప్పుడే విశ్వాసం పెరుగుతోంది

పెరుగుతోంది. బ్రాండ్ ఏపీ మళ్లీ ముందుకెళ్తోంది' అని సీఎం చెప్పారు. భవన నిర్మాణ రంగంలో ఏపీ నూతన విధానం శెభాష్ అనేలా ఉంటుందని, ఏ ఇతర రాష్ట్రమైనా దాన్ని ఆదర్శంగా తీసుకొనేలా చేస్తామని చంద్రబాబు తెలిపారు. '2నెలల్లోనే భవన నిర్మాణాలకు ప్రత్యేక డ్యాష్‌బోర్డును తెస్తున్నాం. అందులో సంబంధిత అన్ని శాఖల సేవలు అందుబాటులో ఉంటాయి. ఎన్‌వోసీలు, ఇతర అనుమతుల కోసం వాటిచుట్టూ తిరగాల్సిన అవసరం ఉండదు. బిల్డింగ్, లేఅవుట్ ప్లాన్లను ఏ శాఖ ఎన్ని రోజుల్లో క్లియరెన్స్ చేసిందో కూడా తెలియజేస్తాం. నిర్ణీత వ్యవధిలో దరఖాస్తు క్లియర్ కాకపోతే ఆటోమేటిక్‌గా అనుమతులు వచ్చేలా చేసి జాప్యానికి బాధ్యులైన సంబంధిత అధికారులపై చర్యలు తీసుకొంటాం' అని ప్రకటించారు. అభివృద్ధికి దోహదం చేసే కొత్త అవకాశాలను అందిపుచ్చుకోవడంలో ఇక్కడ టీడీపీ, కేంద్రంలో ఎన్డీయే ముందుంటాయని చంద్రబాబు అన్నారు. 'పరిశ్రమలు, వ్యవసాయం, పర్యాటకం వృద్ధి కావాలి. అప్పుడే రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగం అభివృద్ధి సాధిస్తుంది. రాష్ట్రంలో 35లక్షల మంది దీనిపై ఆధారపడి ఉన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ఇసుక లభించక నిర్మాణ రంగం కుదేలైంది. పనులు దొరక్క కార్మికులు రోడ్లెక్కారు. మేం అధికారంలోకి వస్తూనే ఉచిత ఇసుక విధానం తెచ్చి నిర్మాణ రంగానికి ఊతమిచ్చాం. ఇసుకను దబాయించి తీసుకొనే హక్కు కల్పించాం. ఈ విషయంలో అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలకు తగిన ఆదేశాలు జారీచేసి అసాంఘిక శక్తులను కట్టడి చేసి సులభతరం చేశాం. ప్రజల జీవన ప్రమాణాలు పెరగాలంటే నిర్మాణ రంగం నిరంతరం అభివృద్ధి చెందాలి. ఈ రంగానికి ప్రభుత్వం అండగా ఉంటుంది. సమస్యలను రియల్‌టైంలో పారదర్శకంగా పరిష్కరిస్తాం' అని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు.

**భూకబ్జాలు చేసేవారిని వదిలిపెట్టం**

'వైసీపీ హయాంలో రికార్డులు తారుమారు చేసి భూకబ్జాలను ప్రోత్సహించారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్టు తీసుకొచ్చి ఇష్టానుసారం చేశారు. మేం ఆ చట్టాన్ని రద్దు చేశాం. ఎప్పుడూ చూడని విధంగా భూ సమస్యలపై దరఖాస్తులు వస్తున్నాయి. వాటి పరిష్కారానికి ల్యాండ్ గ్రాబింగ్ ప్రొహిబిషన్ యాక్టు తీసుకొచ్చాం. ఇకపై భూకబ్జా చేస్తే ఎవ్వరినీ వదిలిపెట్టేది లేదు. స్వర్ణాంధ్ర-2047 విజన్ డాక్యుమెంట్‌ని రూపొందించాం. తలసరి ఆదాయం పెంచేందుకు ప్రణాళికలు రూపొందించాం. ఐదేళ్లలో 20లక్షల ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యం. ఏపీని గ్రీన్ హైడ్రోజన్ హబ్‌గా మార్చబోతున్నాం. ఎన్‌టీపీసీ, జెన్‌కో సహకారంతో గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నాం. రిలయన్స్ సంస్థ బయో ఇంధనంతో ముందుకొచ్చింది. దాదాపుగా రూ.10 లక్షల కోట్ల విలువ చేసే ప్రాజెక్టులు త్వరలో రాబోతున్నాయి. భవిష్యత్తులో రాష్ట్రంలోని అనేక ప్రాంతాలు ఇండస్ట్రియల్ టౌన్‌షిపలుగా మారతాయి' అని చంద్రబాబు తెలిపారు. బిల్డర్లు ఎవరూ తప్పులు చేయొద్దని సీఎం హితవు పలికారు. 'అడ్డదారుల్లో పోవాలని చూడొద్దు. అక్రమ నిర్మాణాలు, లేఅవుట్ల విషయంలో బిల్డర్లు, రియల్టర్లు స్వీయ నియంత్రణ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలి. ఇప్పుడు డ్రోన్ టెక్నాలజీ వచ్చింది. ఎవరైనా తప్పు చేస్తే ఇట్టే తెలిసిపోతుంది. టెక్నాలజీని అనుసంధానం చేసుకొని నూతన ఒరవడులకు శ్రీకారం చుట్టాలి. కృత్రిమ మేధస్సుని వినియోగించుకొని మరింతగా అభివృద్ధి చెందాలి' అని చంద్రబాబు ఆకాంక్షించారు.

# బాబోయ్ సంక్రాంతి.. బస్ టికెట్ ధర రూ.5 వేలకు పైమాటే

రూ.15 వేల నుంచి 20,000 చెల్లించాల్సి వస్తుంది. ఏపీలోని విజయవాడ, గుంటూరు తిరుపతి, పాలకొల్లు, విశాఖపట్నం, భీమవరం, నర్సాపురం, రాజమండ్రి వెళ్లేందుకు ఒక్కో టికెట్‌పై రెండు నుంచి మూడు వేలు పెరగడంపై ప్రయాణికులు లబోదిబోమంటున్నారు. గతంలో రూ.1000 రూపాయలు, రూ.1200 ఉన్న టికెట్ తాజాగా రూ.3000 పైమాటే ఉంది. భీమవరం వెళ్లే ప్రయాణికుల నుంచి రూ. 3000 నుంచి రూ.4000, రాజమండ్రికి రూ. 3500 నుంచి రూ.4000 చెల్లించాల్సి వస్తుంది. ఇందేంటని ప్రశ్నిస్తే.. పండగ వేళ అంతే ఉంటాయి అని ప్రైవేట్ ట్రావెల్స్ బుకాయింపుపై ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# మరిన్ని పిచ్చి కేసులతో వేధిస్తారు: బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్

సమాధానాలు, సమర్పించిన పత్రాలు.. తదితర అంశాలను ఈ సమావేశంలో కేటీఆర్ వివరించారు. ఇదిలా ఉండగా, 'రాబోయే రోజుల్లో ఇలాంటి మరిన్ని పిచ్చి కేసులతో పార్టీ నేతలను ప్రభుత్వం వేధిస్తుంది. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల ఆత్మస్థైర్యం దెబ్బతీయాలని రేవంత్ పిచ్చి ప్రయత్నాలు చేస్తున్నారు. ఏదో ఒక గందరగోళం సృష్టించి స్థానిక సంస్థల గండం నుంచి బయట పడేందుకు ఇలాంటి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ప్రభుత్వం ఎన్ని రకాలుగా ఇబ్బందులు పెట్టినా జనంతో ఉంటే వారే గుండెల్లో పెట్టుకుని చూసుకుంటారు'అని కేసీఆర్ వ్యాఖ్యానించినట్లు సమాచారం.

**ఏడాదిలోనే కాంగ్రెస్ తేలిపోయింది**

'అధికారంలోకి వచ్చిన ఏడాది లోపే కాంగ్రెస్ ప్రభుత్వం తేలిపోయింది. ఉన్న పథకాలు అమలు చేయలేక, కొత్త పథకాలు తెచ్చే తెలివిలేక ప్రభుత్వం చేతులెత్తేసింది'అని కేసీఆర్ అన్నట్లు తెలిసింది. ఎన్నికల హామీలేవీ అమలు చేసే పరిస్థితి లేదని ప్రజలకు అర్థమైందని, గతంలో మనం చేసిన మంచితో పాటు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న చెడును కూడా ప్రజలకు వివరించాల్సిన బాధ్యత బీఆర్ఎస్‌పై ఉందని ఆయన అన్నట్లు సమాచారం. 'స్థానిక సంస్థల ఎన్నికల్లో సరైన రీతిలో పనిచేస్తే ఫలితాలు మనకే అనుకూలంగా ఉంటాయి. పండుగ తర్వాత దృష్టి అంతా పార్టీ నిర్మాణం, బలోపేతంపైనే ఉంటుంది'అని కేసీఆర్ పేర్కొన్నారు.

# బెనిఫిట్ షోలు రద్దంటూ.. ప్రత్యేక షోలకు పర్మిషన్లు ఎందుకు?: తెలంగాణ హైకోర్టు



హైదరాబాద్ : తెలంగాణలో సినిమా టికెట్ల ధరలు, ప్రత్యేక ప్రదర్శనలపై దాఖలైన పిటిషన్‌ను హైకోర్టు ఇవాళ విచారణ జరిపింది. ఈ సందర్భంగా.. ప్రత్యేక ప్రదర్శనలకు ప్రభుత్వం అనుమతులు ఇవ్వడంపై న్యాయస్థానం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. రామ్ చరణ్ నటించిన 'గేమ్ చేంజర్' సినిమాకు టికెట్ల ధరల పెంపు, ప్రత్యేక ప్రదర్శనలపై శుక్రవారం తెలంగాణ హైకోర్టు లో విచారణ జరిగింది. తాజా పరిణామాల దృష్ట్యా బెనిఫిట్ షోలు రద్దు చేశామంటూ, పరోక్షంగా ప్రత్యేక షోలకు అనుమతి ఇవ్వడమేంటని తెలంగాణ ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. అలాగే.. అర్ధరాత్రి ఒంటి గంట దాటిన తర్వాత తెల్లవారుజామున షోలకు అనుమతి ఇవ్వడంపై పునఃసమీక్షించాలని హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిని ఆదేశించింది. "ప్రేక్షకుల భద్రతను దృష్టిలో ఉంచుకుని బెనిఫిట్ , ప్రత్యేక షోలకు అనుమతించొద్దు. నిర్మాత భారీ బడ్జెట్‌తో సినిమాలు తీసి ప్రేక్షకుల నుంచి వసూలు చేసుకోవడం సరైంది కాదు" అని కోర్టు ఈ సందర్భంగా వ్యాఖ్యానించింది. ఈ విషయంపై తదుపరి విచారణను ఈనెల 24వ తేదీకి వాయిదా వేసింది.







## ఎమ్మార్వో ఆఫీస్ ముందు సీపిఐ శ్రేణుల ఆందోళన

జనసముద్రంన్యూస్, నర్సరావుపేట, జనవరి 10.

నరసరావుపేట పట్టణంలో అర్హులైన పేదలకు ఇళ్ళ పట్టాలను ఇవ్వాలని ఎమ్మార్వో కార్యాలయం ఎదుట సీపిఐ శ్రేణులు శుక్రవారం ఆందోళన నిర్వహించాయి. ఈ నిరసన ప్రదర్శనలో సీపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరావు పలువురు సీపిఐ పార్టీ నాయకులు పాల్గొన్నారు. అనంతరం తహసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు.



## మాచర్ల తహసిల్దార్ గా బి.కిరణ్ కుమార్ బాధ్యతలు స్వీకరణ

జనసముద్రం న్యూస్, మాచర్ల, జనవరి 10.

మాచర్ల నూతన తహసిల్దార్ గా బందెల కిరణ్ కుమార్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. కలెక్టరేట్లో ఏవోగా విధులు నిర్వహిస్తున్న అరుణ్ కుమార్ బదిలీపై మాచర్ల తహసిల్దార్ గా రావడం జరిగింది. ఇప్పటివరకు డిప్యూటీ తహసిల్దార్ బత్తుల వాణి ఇంచార్జ్ తహసిల్దారుగా బాధ్యతలు నిర్వర్తించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ మండలంలో భూ సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు.



## బిక్కవోలు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శిక్షణ తరగతులు

జనసముద్రంన్యూస్: బిక్కవోలు,జనవరి:10 తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండల ప్రజా పరిషత్ కార్యాలయంనందు అనపర్తి,రంగంపేట,బిక్కవోలు మండలాల ఫీల్డ్అసిస్టెంట్లకు ఒక్కరోజు శిక్షణా తరగతుల కార్యక్రమంనిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీడీవో వి.శ్రీనివాస్ మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలకు ప్రభుత్వం నిర్ణయించిన సరాసరి వేతనం 300 రూపాయలు వచ్చేలా మార్కౌట్లు ఇచ్చిపని చేసేలా కొలతల పై ఫీల్డ్అసిస్టెంట్లు శిక్షణ తీసుకుని గ్రామస్థాయిలో పనులు చేయించాలని తెలిపారు. ఈ కార్యక్ర మంలో రిసోర్స్ పర్సన్ లు,ఏపీఓ జి. అగస్టిన్ కుమార్,ఈసీ కె.సందీప్ రెడ్డి, రంగంపేట ఈసి రాజేష్, గోకవరం జేఈ పి,రత్న రాజు మరియు ఫీల్డ్అసిస్టెంట్లు పాల్గొన్నారు..






## నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎంఆర్ఓ ని కలిసిన కొమెర, మాచర్ల కూటమి నేతలు

జనసముద్రంన్యూస్, మాచర్ల, జనవరి 10. మాచర్ల నూతన తహసీల్దార్ గా భాద్యతలు స్వీకరించిన బందెల కిరణ్ కుమార్ ని మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు మర్యాద పూర్వకంగా కలిసి శాలువా తో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొమెర శ్రీను, బత్తుల కుమార్, దేరంగుల దశరయ్య, నర్రా రాముడు, కొమెర నాగేశ్వరావు, బత్తుల మల్లిఖార్జున, వేముల బాలస్వామి, బత్తుల చెంచయ్య పాల్గొన్నారు.

# మాచర్ల నూతన తహశీల్దార్ గా బాధ్యతలు చేపట్టిన

### బి.కిరణ్ కుమార్ కి ఘన సత్కారం చేసిన దళిత ప్రజా సంఘాల నాయకులు





జనసముద్రంన్యూస్, మాచర్ల, జనవరి 10. పల్నాడు జిల్లా మాచర్ల మండల నూతన తహశీల్దార్ గా ది.09-01-2025 అనగా శుక్రవారం బాధ్యతలు చేపట్టిన బి.కిరణ్ కుమార్ ను దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈసందర్భంగా దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం వ్యవస్థాపకులురాష్ట్ర అధ్యక్షులుకుక్కమూడి ప్రసాద్ మాట్లాడుతూ మాచర్ల నూతన తహశీల్దార్ గా బి.కిరణ్ కుమార్ రావడం గర్వంగా ఉందని, మాచర్ల పట్టణంలో, సమీప గ్రామాలలో ఉన్న ఇండ్ల స్థలములు, భూసమస్యల పరిష్కారానికి తహశీల్దార్ కృషి చేయాలని కొందరు ఈ పట్టణంలో ఇండ్ల స్థలాలు, పొలాలు ఇప్పిస్తామని సంఘాలు, సభ్యతాల పేరుతో పేద ప్రజలను మోసం చేస్తూ డబ్బులను దండుకుంటున్నారని, అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, అర్హులైన పేదవారికి ప్రభుత్వమే స్థలాలను, సంక్షేమ పథకాలను అందిస్తుందని, అర్హులైన పేదవారు స్థలాలు, పొలాలు, సంక్షేమ పథకాల విషయంలో ప్రత్యక్షంగా అధికారులను సంప్రదించి విన్నవించుకోవచ్చని తెలియజేశారు. ఎంఆర్ఓ కి అభినందనలు తెలియజేసిన వారిలో దళిత బహుజన భీమ్సేన రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు జార్జి, జాతీయ ప్రజా హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు గురజాల అప్పారావు, జగ్జీవన్ రామ్ చర్మకారుల సంక్షేమ సంఘం మాచర్ల మాజీ పట్టణ అధ్యక్షులు కందుల రవికుమార్,దళిత సీనియర్ నాయకులుకడియం అన్నారావు, కుక్కమూడి యాకోబు, పశువేముల గ్రామసర్పంచ్ కర్రా చిన రంగయ్య తదితరులు ఉన్నారు.

## ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి హైలెట్ ప్రోగ్రాం అన్ని ఫోటోలు వచ్చేటట్టు చూడండి సార్

### కోడిపందాలు పేకాట గుండాట ఆడే వారిపై విధించే శిక్షలపై అవగాహనకార్యక్రమం





(జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా గోపాలపురం నియోజకవర్గ ప్రతినిధి) ద్వారకా తిరుమల, జనవరి 10. ద్వారకా తిరుమల గ్రామంలో మండల రెవెన్యూ అధికారి జే వి సుబ్బారావు మరియు ద్వారకాతిరుమల ఎస్సై సుధీర్ ఆధ్వర్యంలో రాబోయే సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించబోయే కోడి పందాలు మరియు జూదము అనగా పేకాట గుండాట కోతబంతి వంటి వాటిపై ఉన్న నిషేదం గురించి ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. హైకోర్టు వారు ఉత్తర్వులు రిట్ పిటిషన్ పిల్ నెంబర్ 320/2014. మరియు రిట్ పిటిషన్ పిల్ నెంబర్.177/2016 తేదీ. 26 12 .2006 సెక్షన్ 144 సి ఆర్ పి సి ప్రకారం ఎవరైనా అతిక్రమించిన ఎడల తీసుకోబోయే చట్టపరమైన చర్యలు గురించి మరియు విధించే జరిమానాల గురించి పంచాయతీ సెక్రెటరీ జి టి శ్రీనివాస్ వివరించి చెప్పడం జరిగింది. మరియు ఈ కార్యక్రమంలో మహిళా పోలీసు లక్ష్మీ సుజన మాట్లాడుతూ జంతువుల పట్ల క్రూరత్వం నిరోధక చట్టం 1960 ప్రకారం మరియు ఆంధ్రప్రదేశ్ గేమింగ్ యాక్ట్ 1974 ప్రకారం ఎవరైనా పట్టుబడితే ఒక సంవత్సరం జైలు శిక్ష మరియు ఐదువేల రూపాయలు వరకు జరిమానా విధించబడుతుందని వివరించి చెప్పడం జరిగింది. అంతేకాకుండా కోడిపందాలు ఇతరత్రా చట్ట వ్యతిరేక కార్యక్రమాల నిర్వహణకు స్థలము ఇచ్చిన యజమానుల పైన ,నిర్వహించిన వారి పైన, ప్రోత్సహించిన వారిపైన, కోర్టు ధిక్కార నేరము కింద చట్టరీత్యా చర్యలు తీసుకొనబడునని చెప్పడం జరిగింది. పంచాయతీ సెక్రెటరీ జి టి శ్రీనివాస్ మాట్లాడుతూ జూదంలో పోగొట్టుకునే డబ్బు తిరిగి రాదు .మరియు జూదం ఆడటం వల్ల వచ్చే గెలుపు తాత్కాలికం . ఈ తాత్కాలిక గెలుపు కోసం చాలామంది ఆర్థికంగా భారీగా నష్టపోతున్నారు. కనుక ప్రజలు సాంప్రదాయబద్ధమైన, ఆరోగ్యకరమైన ఆటలు అనగా కబడ్డీ, కోకో వంటివి ఆడటం లేదా చూడటం వల్ల పండుగ వాతావరణ ఆహ్లాదంగా ఉంటుందని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది మహాలక్ష్మి, భవాని, పురుషోత్తం, సాదిక్, రాజశేఖర్, సుస్మిత, నరేష్, విజయ్ పాల్గొన్నారు.

# వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం నందు వార్షిక ధనుర్మాస.







జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. జనవరి. 10.

గుడివాడ పట్టణం పాటి మీద జగన్నాధపురం లో వేంచేసీయున్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం నందు వార్షిక ధనుర్మాస మహోత్సవములలో భాగంగా ఈరోజు అనగా 08.01.25 ముత్యాల హారతి సందర్భంగా ధనుర్మాస మహోత్సవములు పూర్తి అయ్యి 50 సంవత్సరాలు అయినా సందర్భంలో శ్రీ వెల్లి పుత్తూరు నుంచి శ్రీ ఆండాలమ్మవారికి శేష వస్త్రము పూలదండ మరియు చిలక తీసుకుని వేద పండితులు రైల్వే స్టేషన్ వద్ద గల దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి చైర్మన్ అయినా మరియు ఈ సంవత్సర వార్షిక ధనుర్మాసకర్త అయిన చలసాని ఇందిరా రమణారావు ఇంటి వద్ద నుండి మేలతాలములతో గోవింద నామస్మరణతో కోలాటం నృత్యములతో అంగరంగ వైభవోపేతముగా గొప్ప ఊరేగింపుగా వేదమంత్రోచరణలను నడుమ శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానమునకు విచ్చేసి శ్రీ గోదా అమ్మవారి రథోత్సవ కార్యక్రమంలో పాల్గొని శ్రీ స్వామి అమ్మవార్లకు నిర్వహించేది ముత్యాల హారతుల కార్యక్రమాన్ని అత్యంత వైభవముగా నిర్వహించడం జరిగినదిని ఆలయ కార్య నిర్వహణ అధికారి శ్రీ కందుల వేణుగోపాలరావు తెలియజేసినారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ మంత్రివర్యులు శ్రీ పిన్నమనేని వెంకటేశ్వరరావు మరియు టిడిపి నాయకులు జగన్మోహన్ రావు మరియు వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ రావి వెంకటేశ్వరరావు మరియు భక్తులు పాల్గొనడం జరిగినది. ఈ సందర్భంగా చలసాని ఇందిరా రమణారావు మాట్లాడుతూ ఆలయం నిర్మించి 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంలో మరియు ఆండాళ్ గోష్టి సభ్యుల ద్వారా ధనుర్మాస మహోత్సవములు 50 సంవత్సరములు పాటుగా అత్యంత వైభవపేతముగా భక్తిశ్రద్ధలతో నిర్వహించిన సందర్భంగా ఈ సంవత్సర వార్షిక ధనుర్మాస మహోత్సవములు అత్యంత వైభవముగా నిర్వహించబడుచున్నవి అని గుడివాడ పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలు భక్తులు యావన్మంది విచ్చేసి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని శ్రీ స్వామివారి కృపకు పాత్రులు కాగలరని మరియు తిరుమల తిరుపతి దేవస్థానమునకు మాత్రమే శ్రీవల్లి పుత్తూరు నుంచి శ్రీ అమ్మవారి మాల చిలుక శేష వస్త్రం బ్రహ్మోత్సవముల సందర్భముగా వచ్చునని అంతటి మహాభాగ్యమును గుడివాడ శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానమునకు తీసుకురావడం మహదానందకరంగా ఉన్నది అని తెలియజేసినారు.



## శ్రీ కోదండ రామాలయంలో ఘనంగా ముక్కోటి ఏకాదశి మహోత్సవం

జనసముద్రంన్యూస్: బిక్కవోలు,జనవరి:10 తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో చేరువువీధిలో వెలిసిన శ్రీ కోదండ రామాలయం లో ముక్కోటి ఏకాదశి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు సబ్బేళ్ళ రామారెడ్డి మాట్లాడుతూ ఉదయం 4 గంటలకు స్వామి వారి అఖండ జ్యోతి వెలిగించి స్వామి వారి నామస్మరణ తో గౌతమి నదికి వెళ్లి స్థానము ఆచరించి ఆలయం లో ఏకాహం(భజనా కార్యక్రమం) మొదలు పెట్టాము. మళ్ళీ తిరిగి మరుసటిరోజు ఉదయం 5 గంటలు వరకు భజన కార్యక్రమం జరుగుతుంది అని ఈ 24 గంటలు నిర్విరామంగా జ్యోతి ప్రజ్వలన జరుగుతుంది అని తెలియజేసారు..



## ముక్కోటి ఏకాదశి సందర్భంగా భోగేశ్వర స్వామిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్, దంపతులు

జనసముద్రం న్యూస్ జనవరి 10 ( పామిడి )

ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకోని మండల కేంద్రంలో ఉన్నటువంటి ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ భోగేశ్వర స్వామి ఆలయంలోని శ్రీ చెన్నకేశవ స్వామి వారిని మరియు భోగేశ్వర స్వామి వారిని గుంతకల్లు మాజీ శాసనసభ్యులు, తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్. జితేంద్ర గౌడ్ మరియు ఆయన సతీమణి సుమిత్రమ్మ దర్శించుకోవడం జరిగింది.పామిడి పట్టణం తెదేపా శ్రేణులు మాజీ ఎమ్మెల్యే దంపతులకు ఘన స్వాగతం పలికిన అనంతరం ప్రత్యేక దర్శనం చేయించడం జరిగింది. ఆలయ పురోహితులు మాజీ ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్ దంపతులు పేరుమీద ప్రత్యేక అర్చన చేసి అనంతరం శాలువాతో సత్కరించడం జరిగింది.ఈ కార్యక్రమం లో పార్లమెంట్ రైతు సంఘం అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జి ఎమ్ చ్ లక్ష్మి నారాయణ రెడ్డి, తెదేపా పామిడి పట్టణ అధ్యక్షులు జింకల రామకృష్ణ, మస్తాన్, రంగముని, శివారెడ్డి, యుగంధర్, పామిడి పట్టణ తెదేపా శ్రేణులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మహిళలకు ముగ్గుల పోటీలు

## నిర్వహించిన రోటరీ క్లబ్ ఆఫ్ మాచర్ల,కెసిపి యాజమాన్యం.

జన సముద్రం న్యూస్ మాచర్ల జనవరి 10.రోటరీ క్లబ్ ఆఫ్ మాచర్ల మరియు కెసిపి యాజమాన్యం సంయుక్తంగా కెసిపి ఆఫీసర్స్ కాలనీలో సంక్రాంతి శుభ సందర్భంలో మహిళలకు ముగ్గుల పోటీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణంలోని మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని సంప్రదాయమైన, అందమైన రంగవల్లికలు, ముగ్గులు వేయడం జరిగింది. ఈ పోటీలలో మొదటి బహుమతి భ్రమరాంబికా జువెలర్స్ కన్నెగంటి భాస్కరాచారి వెండి గిన్నెను శైలజ కి, రెండవ బహుమతి రాధికా జ్యువెలర్స్ ఉస్తేపల్లి రాంబాబు వెండి గ్లాసును ప్రశాంతి మరియు మూడో బహుమతి శ్రీ డిజైనర్ %ు% బోటిక్ ప్రొప్రైటర్ గోపరపు రజిత వెండి కుంకుమ భరణి ని సునీత కు ఇవ్వడం జరిగింది. సుమారు పది కన్సోలేషన్ బహుమతులు మరియు పాల్గొన్న ప్రతి మహిళకు ప్రత్యేక బహుమతులు అందించడం జరిగింది. అంతరించిపోతున్న సాంప్రదాయాలను తెలియ జేయాలని ఉద్దేశంతో కాలేజీ విద్యార్థినిలకు కూడా ప్రత్యేక పోటీలను నిర్వహించి గెలు పొందిన వారికి ఆకర్షణమైన బహుమతులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షురాలు కొండవీటి కృష్ణకుమారి, సెక్రటరీ నిమ్మగడ్డ సురేఖ, ప్రోగ్రాం కన్వీనర్లు అన్నపురెడ్డి నాగార్జున రెడ్డి, లక్ష్మీ , సమస్థితి మహిళా మండలి అధ్యక్షురాలు సుశీల మరియు జాగృతి మహిళా మండలి సభ్యులు అందరూ పాల్గొన్నారు.

## ద్వారకానాధుని ఉత్తరద్వార వైకుంఠదర్శనం




(జనసముద్రం మీద ఏలూరు జిల్లా గోపాలపురం నియోజకవర్గం ప్రతినిధి) ద్వారకాతిరుమల, జనవరి 10. రాష్ట్ర ప్రధాన దేవాలయాల్లో ఎంతో ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రం ద్వారకా తిరుమల చిన్న వెంకన్న ఆలయాన్ని ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని నాలుగు గంటల 15 నిమిషాలకిమొదటిగా ఆలయ ధర్మకర్త చైర్మన్ సుధాకర్రావు నివృత్తి రావు వంశపారపర్యం వారు. మరియు రాజమండ్రిఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, గోపాలపురం శాసనసభ్యులు. మద్దిపాటి వెంకటరాజుదర్శించుకున్నారు అనంతరం. భక్తులు బారులు తీరారు.వైకుంఠ ద్వారం ద్వారా దేవదేవుని దర్శించుకుని అనంతరం స్వామివారి నిజస్వరూప దర్శనాన్ని చేసుకున్నారు.గోవింద స్వాములు గోవింద నామస్మరణలతో శ్రీవారిని ఇరుముడితో దర్శించుకుని అనంతరం జంట గోపురాలు వద్ద ఏర్పాటుచేసిన హెూమంలో హెూమ ద్రవ్యాలు వేసి 41 రోజులు భక్తిశ్రద్ధలతో దీక్షబూనిన మాలలు బ్రాహ్మణులతో తీయించారు.జిల్లా అధికారులు నాయకులు ఆలయాన్ని సందర్శించారు.ఆలయానికి విచ్చేసిన వారికి అధికారులు ఘన స్వాగతం పలికి ఉత్తర ద్వార దర్శనంలో వెండి గరుడవాహనం పై కొలువై న స్వామి అమ్మవార్లను దర్శించుకుని స్వామి వారి నిజస్వరూపం దర్శించుకున్నారు. ఆలయ ముఖ మండపంలో పండితులు వేద ఆశీర్వచనాలు పలకగా వారికి దేవాలయ ఇంచార్జి ఈ వో వేంద్ర త్రినాధ రావు స్వామివారి ప్రసాదాలను జ్ఞాపికను అందించారు.అధికారులు గత కొన్ని రోజులుగా భక్తుల రద్దీ దృష్ట్యా భారీ క్యూలైన్లను ఏర్పాటు చేసినా గోవింద స్వాములు,వృద్ధులు, మహిళలు, పసిపిల్లలతో క్యూలైన్లో గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి ఉందని భక్తులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నామని ఉద్యోగులు అత్యుత్సాహాన్ని ప్రదర్శించారని అధికారులు పర్యవేక్షణలో విఫలమయ్యారని భక్తిశ్రద్ధలతో వచ్చే భక్తుల మనోభావాలు దెబ్బతినే విధంగా ఉన్నాయి అని భక్తులు తెలియజేశారు.

## వైకుంఠ ఏకాదశి సందర్భంగా వైష్ణవాలయాలలో ప్రత్యేక పూజలు





జనసముద్రంన్యూస్: బిక్కవోలు, జనవరి:10 తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండలంలో బలభద్రపురం గ్రామంలో వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా వైష్ణవాలయాల్లో ప్రత్యేక పూజలు జరిపారు. గ్రామంలో ప్రతి రామాలయంలోనూ భక్తులు భజనలు చేశారు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో భక్తులకు ఉత్తర ద్వారం ద్వారా స్వామి వారు దర్శనమిచ్చారు కాలువవీధి,నడివీధి, చెరువువీధి, నందిరా మాలయం, గొల్లపేట,వెలమపేట,నైలీలపేట మరియు గ్రామంలోగల అన్ని రామాలయం లోనూ దైవనామస్మరణతో మారుమ్రోగయి ఈ సందర్భంగా కాలవ వీధి రామాలయ కమిటీ సభ్యులు కోనాల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ వైకుంఠ ఏకాదశి మరియు విశిష్ట పర్వదినాలరోజుల్లో గ్రామంలో గల అన్ని రామాలయాలకు పుష్పాలంకరణచేసి, పూజలు నిర్వహించి భక్తులు ఉదయం నుండి మరుసటి రోజు ఉదయం వరకు దైవ నామస్మరణ తో భజనలు చేస్తారని వచ్చిన భక్తులందరికీ తీర్థ ప్రసాదాలు పంపిణీ చేస్తారని ఇది ప్రతి సంవత్సరం కొనసాగుతుందని తెలియజేశారు



## ఘనంగా వైకుంఠ ఏకాదశి మహెూత్సవ కార్యక్రమం

జన సముద్రం న్యూస్ దొనకొండ ప్రతినిధి

దొనకొండ మండలంలోని అడ్డరోడ్లో గల విరాట్ నగర్ లో గల ఆనంద ఆశ్రమంలో వైకుంఠ ఏకాదశి శ్రీ గోవింద మాంబ మహాదేవి అవతరణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు తెల్లవారుజామున 5 గంటల నుండి శ్రీ గోవింద అమ్మ వీరబ్రహ్మేంద్రస్వామి వారికి పంచామృత అభిషేకాలు అష్టోత్తర శతనామావళి పూజలు అన్నపూర్ణ సహిత విశ్వేశ్వర స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక అలంకరణలు చేసి కాళికాంబ సప్తశతి శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి వారి కి ప్రత్యేక పూజలు భజన చేసి మహా నైవేద్యాలు సమర్పించి సామూహిక హారతులు ఇచ్చారు. వచ్చిన భక్తులకు శ్రీ భైరవానంద స్వామి ప్రధాన అర్చకులు మణి బాబు శర్మ తీర్థప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో భక్తులు పాల్గొనడం జరిగింది

# ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి మోడల్స్ పై శిక్షణ





రాయచోటి – జనసముద్రం న్యూస్ జనవరి,10

అన్నమయ్య జిల్లా జిల్లా వ్యవసాయ అధికారి చంద్రనాయక్ ఆదేశాల మేరకు జిల్లాలోని ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి విడతల వారీగా ఎనిమిదవ బ్యాచ్ అయినటువంటి సిబ్బందికి ఐదు రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని అన్ని మండలాల్లో పనిచేస్తున్నటువంటి ఒకరోజు క్షేత్ర స్థాయి శిక్షణ కార్యక్రమానికి సంబేపల్లి మండలం రౌతు కుంట గ్రామం నీకు చెందిన పిరు సాబ్ రైతు పొలంలో డివిజనల్ మోడల్ మేకింగ్ ట్రైనర్ సుబ్రమణ్యం ఆచారి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం భవిష్యత్ తరాలకి ఒక దివ్య ఔషధమని అందుచేత యువత వారికున్న సమయంలో వ్యవసాయానికి కూడా కొంత భాగం కేటాయిస్తూ వ్యవసాయ రంగాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని అందులో భాగంగా ప్రకృతి వ్యవసాయం చేస్తూ రైతులకు పెట్టుబడులు తగ్గిస్తూ మంచి ఆహార ఉత్పత్తులు మానవాళికి ఇవ్వాలని అలాగే కరువు నివారణ మోడల్ దీనిని మన ప్రాంతాలలో రైతులు ఎక్కువగా సాగు చేయలేని భూములను గుర్తించి వారందరికీ వారితో ఈ యొక్క బీడు భూములను సాగులోకి తీసుకురావడం కోసం కరువు నివారణ మోడల్ బాగా ఉపయోగపడుతుందని ఇందులో ముందుగా మూడు అడుగుల వ్యత్యాసంతో ఒక అడుగు వ్యాసంతో ఈ యొక్క పిట్లని ఏర్పాటు చేసుకొని అందులో ఘనజీవామృతం వేసుకుంటూ మధ్యనుండి తూర్పుకి ఆరు అంగుళాలకి గోరుచిక్కుడు పడమర వైపు ఆరు అంగుళాలకి అలసంద దక్షిణం వైపు ఆరు అంగుళాలకి అణుములు ఉత్తరం వైపు ఆరు అంగుళాలకి సజ్జ అలాగే మధ్య భాగంలో కంది మరొకపిట్లో ఆముదం ఇలా మధ్యలో ఉన్న విత్తనాలని మొక్కకి మొక్కకి మారుస్తూ విత్తనాల్ని నాటుకోవాలి ఈ విధంగా మొత్తం పొలమంత కూడా చేసినట్లయితే కొంచెం వర్షం పడిన గాలిలో ఉండే తేమను ఘనజీవామృతం తీసుకుని ఆ యొక్క మొలకెత్తిన మొక్కలకి ఇవ్వడం వల్ల అవి జీవిస్తూ ఒక రకమైన మధ్యస్థ వాన పడిన అవి కాపు కొచ్చి రైతుకు కొంత ఊరటగా ఆదాయాన్ని ఇవ్వగలవు అలాగే భూమిని కప్పి ఉంచడం వల్ల వాతావరణంలోని హరితగృహ వాయువులు తటస్థంలో ఉండి వాటిని భూమిలోకి పంపే ప్రక్రియ మొక్కలు చేయడం వల్ల వాతావరణ మార్పులు రాకుండా ఉంటాయి అంతే కాకుండా వివిధ రకాల విత్తనాలని విత్తన గుళికలు తయారు చేసే విధానం లో భాగంగా విత్తనాలను బీజామృతంతో విత్తన శుద్ధి చేయడం వాటిపై ఒక లేయర్ లాగా బంక మట్టి ఒక లేయర్ లాగా ఘనజీవామృతం మరొక లేయర్ లాగా బూడిద చల్లి ఈ యొక్క విత్తనాలని కరువు నివారణ మోడల్ లో నాటు కోవాలి నీటి సదుపాయం ఉన్న రైతులు ఏటీఎం మోడల్ దీనివల్ల రైతులకి నిరంతర ఆదాయం నిరంతర దిగుబడి రావడం వల్ల రైతు అధిక లాభం పొందుతారు ఈ విధానం తక్కువ పొలం ఉన్నవారు కూడా సాగు చేయవచ్చు మరొక విధానం ఐదు రకాల ప్రధాన పంటలు 20 రకాల బయోడైవర్సీ పంటలు వెతుక్కోవడం వల్ల ఈ విధానాన్ని ఏ గ్రేడ్ మోడల్ అని దీనివల్ల రైతుకు అన్ని రకాల కూరగాయలు ఒకే పొలంలో పండుతాయి అంతేకాకుండా భూమి నిరంతరం పంటలతో కప్పబడి ఉంటుంది నేల గుల్లబారడం జీవవైవిద్యం కలగడం జరుగుతాయి అని తెలియజేశారు ఈ మూడు పద్ధతులను కూడా అందరూ సమిష్టిగా పనిచేసి ఈ మోడల్ ను తయారు చేయడం ఈ మోడల్ ను ప్రజలందరికీ చూపించడం మరియు గ్రామ రైతులందరితో గ్రామంలో ర్యాలీ నిర్వహించి మానవహారం చేసి ప్రజలను చైతన్యం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు ప్రజలు మహిళా సంఘ సభ్యులు జిల్లా ప్రకృతి వ్యవసాయ విభాగం సిబ్బంది మరియు ప్రకృతి వ్యవసాయ మండల సిబ్బంది ఐ బి ఐ సి ఆర్ పి లు . ఐ సి ఆర్ పి లు.యూనిట్ ఇన్చార్జిలు . మాస్టర్ ట్రైనర్ మానస. ఎన్ఎఫ్ఏలు. పాల్గొన్నారు

# సమస్యలపై అధికారులు ఎప్పటికప్పుడు స్పందించి పరిష్కరించాలి

### ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి .



లక్కిరెడ్డిపల్లె జనసముద్రం న్యూస్ జనవరి 10 .

ప్రజల సమస్యలపై అధికారులు ఎప్పటికప్పుడు స్పందించి పరిష్కరించాలని ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు.సోమవారం స్థానిక ఎంపీడీవో సభా భవనంలో ఏర్పాటుచేసిన మండల సమావేశానికి ఎంపిడిఓ రెడ్డేయ్య, ఎమ్మార్వో శ్రీనివాసులు లతో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అనారోగ్యంతో మృతి చెందిన ఏవో గురుప్రసాద్, అటెండర్ సునీత లకు సంతాపం తెలిపి మౌనం పాటించారు. ఈ సందర్భంగా సభ్యులు పలు సమస్యలను సభ దృష్టికి తీసుకొచ్చారు. గుడ్లవారిపల్లెలో స్కూల్ బిల్డింగ్ భవనమును కొంతమంది ఆక్రమించుకున్నారని ఈ విషయం స్థానిక ఎంఈఓ చక్రె నాయక్ కి తెలియజేసిన పట్టించుకోవడంలేదని ఆ గ్రామ సర్పంచ్ వెంకటనారాయణ రెడ్డి తెలిపారు. ఫిబ్రవరి 28,మార్చి1,2 న జరగబోవు గంగమ్మ జాతర సందర్భంగా జాతరకు వచ్చే భక్తుల సౌకర్యార్థం రోడ్లు గుంతల మయమై దర్శనమిస్తున్నాయని ఆర్ అండ్ బి, పంచాయతీ అధికారులు చొరవ చూపి వాటికి మరమ్మతులు చేయాల్సి ఉంటుందని తెలిపారు. చాలా గ్రామాల్లో చెరువులు , చెక్ డ్యాం లు కోతలకు గురి అయ్యయని వాటికి పరమ్మతులు చేయాలని కోరారు. నిరుపయోగంగా ఉన్న అంగన్వాడీ బిల్డింగులు పనులు పూర్తిచేసి వినియోగంలోకి తీసుకురావాలని సర్పంచులు కోరారు. రాయచోటి వయా లక్కిరెడ్డిపల్లె, రామాపురం మీదుగా కడపకు ఆర్టీసీ సర్వీసులను పునరుద్ధరించాలని గత మండల సమావేశంలో రవాణా శాఖ మంత్రి ఆదేశించిన నేటికీ ఆర్టీసీ అధికారులు పట్టించుకోక పోవడంపై సభ్యులు ఆర్టీసీ సిబ్బందిని నిలదీశారు. గతంలో ప్రభుత్వం రీసర్వేని పక్కాగా నిర్వహించాలని సూచించిన క్షేత్రస్థాయిలో సిబ్బంది ఎక్కడో ఒక దగ్గర కూర్చుని వారికి ఇష్టానుసారంగా రీ సర్వే చేసి రైతుల భూములను ఒకరికి ఒకరు పొంతన లేకుండా ఆన్లైన్లో నమోదయాయని, ఈనెల 20 నుండి చేపట్టబోతున్న రీ సర్వే గ్రామాలలో దండోరా వేయించి రైతులకు ముందు రోజు తెలియజేసి వీళ్ళు పైకి వెళ్లి రీ సర్వే చేయాలని సభ ఎదుట సభ్యులు కోరారు. రైతులు ఏ ఏడాది ఉలవ అధికంగా సాగు చేశారని, మునుపెన్నడూ లేని విధంగా ఉలవకు కూడా చీడపీడలు ఎక్కువై పంట దిగుబడి పూర్తిగా తగ్గిపోయిందని దీనిపై వ్యవసాయ అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని పలువురు ఎంపీటీసీలు కోరారు. మామిడి తోటలకు ప్రభుత్వం సబ్సిడీ ద్వారా లింగాకర్షణ బుట్టలు అందజేయాలని కోరారు. సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున వైద్య సిబ్బంది గ్రామాలలో ముందస్తుగా ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు సమరసింహా రెడ్డి, కోఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్, ఎంపీటీసీ సభ్యులు దస్తగిరి, ఉదయగిరి ఎల్లమ్మ, రామాసుబ్బమ్మ,లక్ష్మీనారాయణ,మోటుపల్లిరాధ, సర్పంచులు వెంకటనారాయణ రెడ్డి గడ్డం కళ్యాణి ప్రభాకర్ రెడ్డి,రమణయ్య,నాగిరెడ్డి,జనార్దన్ రెడ్డి, మహేంద్ర బాబు,కేసవయ్య, చేంద్రా యుడు,,పి ఆర్ ఏ ఈ సుబ్రహ్మణ్యం, ఆర్ డబ్ల్యు ఎస్ ఏ ఈ కిషోర్, ఐసిడిఎస్ సిడిపిఓ పద్మావతి, ఎంఈఓ లు చక్రేనాయక్, వ్యవసాయ అధికారి రమేష్ బాబు రావు, ఉద్యాన శాఖ అధికారి నాగమణి,వెలుగు ఏ.పి.వో.నిరంజన్,కోనంపేట, దేవలంపల్లే పి.హెచ్సి వైద్యులు సిద్దయ్య, సుమలత,ఇన్చార్జి ఏ.పి.వో వేంకటపతి, వివిధ శాఖలకు చెందిన మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు,తదితరులు పాల్గొన్నారు.

# సేవ చేయడం సహాయం చేయడం అలవాటుగా మార్చుకున్న స్వామి

### చైర్మన్ పాణ్యం.సుబ్రమణ్యం స్వామి







కాశీనగరం అప్పారావు సర్కిల్ జన సముద్రం న్యూస్ జనవరి 10

ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం జాతీయ ప్రధాన రహదారి ముక్కా వారి పల్లె క్రాస్ నుండి 2: 5కీ. మీ పెద్దఓరంపాడు, పాపిరెడ్డిపల్లి, రాళ్లచెరువు పల్లి మూడు గ్రామాల మధ్యన ముచ్చటగా అప్పారావు సర్కిల్ కాశి నగరం నందు వెలసియున్న జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్న సమర్పణ ఆలయం నిత్య అన్నదాన ఆశ్రమం చైర్మన్ పాణ్యం సుబ్రహ్మణ్యం స్వామి వారి అలవాటును వృద్ధులకు దివ్యాంగులకు బాల బాలికలకు పేదవారికి ఉచిత సేవ చేయడం, సహాయం చేయడం అలవాటుగా మార్చుకొని ఎంతోమంది పేదలకు ఆకలి తీరుస్తూ ఎన్నో ప్రాంతాలలో అనారోగ్యంతో ఇబ్బంది పడే పేద కుటుంబాలను ఆదుకుంటూ వారికి ఆసుపత్రి ఖర్చులు నిమిత్తం సహాయం అందించడం, ఎంతోమంది పేద కుటుంబాలలోని మహిళలకు వివాహ ఖర్చుల నిమిత్తం సహాయం అందించడం వివాహ ఖర్చులకు సరిపడా నిత్యవసర సరుకులను అందించడం ఎంతోమందికి చదువుకు దూరంగా ఉంటున్న అటవీ ప్రాంతాలలో తోటలలో కాపలా ఉంటున్న పేద కుటుంబాలను గుర్తించి తల్లిదండ్రులను ఒప్పించి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పిస్తూ వారికి అవసరమగు విద్యాసామాగ్రి వస్త్ర సామాగ్రి మరియు వారి కుటుంబానికి అవసరమగు నిత్యవసర సరుకులు సహాయం చేస్తూ ఎంతోమంది చదువుకు దూరంగా ఉంటున్న విద్యార్థులను గుర్తించి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడం వారిని విద్యావంతులుగా తీర్చిదిద్దడం ఎంతోమంది సుబ్రహ్మణ్యం స్వామి సహాయం తో ఉన్నత విద్యలను అభ్యసించి పట్టభద్రులుగా పట్టాలు పొంది కొందరు ఉద్యోగాలు పొంది జీవనజ్యోతి ఆనంద నిలయం చైర్మన్ పాణ్యం సుబ్రహ్మణ్యం స్వామి సహాయం తో మేము ఉన్నత చదువులు , ఉద్యోగాలు పొంది కొందరికి ఉద్యోగాలు ప్రాప్తించడం చైర్మన్ సుబ్రహ్మణ్యం స్వామి ఆ రోజులలో మమ్ములను విద్య మార్గంలో నడిపించడం ఈ రోజులలో మేము ఉన్నత ఉద్యోగులుగా సమాజంలో ఉంటున్నాం అంటూ జీవనజ్యోతి ఆనంద నిలయం సందర్శిస్తూ ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు చైర్మన్ సుబ్రహ్మణ్యం స్వామి అందిస్తున్న సేవలు వెల కట్టలేనివి వారు అందిస్తున్న సేవలకు కులం మతం ప్రాంతం వర్గం వర్ణం రాజకీయం సంబంధం లేకుండా ఎలాంటి తేడా చూపకుండా అందరికీ వారి సేవలను ఉచితంగా అందించడం సాక్షాత్తు దైవ స్వరూపం చైర్మన్ సుబ్రహ్మణ్యం స్వామి రూపంలో సేవలను కొనసాగిస్తున్నట్లు జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం సందర్శిస్తున్న ప్రతి ఒక్కరూ వారి హృదయం ద్వారా వస్తున్న మాటల ద్వారా తెలుపుతున్నారు.

# వైకుంఠ ఏకాదశి పర్వదిన వేడుకలు.



జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. జనవరి.10.

గుడివాడ శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో అత్యంత వైభవంగా జరుగుతున్న... వైకుంఠ ఏకాదశి పర్వదిన వేడుకలు తెల్లవారుజాము నుండి వేలాదిగా స్వామి వారిని దర్శించుకుంటున్న భక్తులుతెల్లవారుజాము నాలుగు గంటలకు.. స్వామి వారి ఉత్తర ద్వారా దర్శనాన్ని ప్రారంభించిన ధర్మకర్తల కమిటీ మాజీ చైర్మన్ చలసాని ఇందిరారమణారావు స్వామివారిని దర్శించుకునేందుకు వేలాదిగా వస్తున్న భక్తులకు అసౌకర్యం కలగకుండా... ప్రత్యేక చర్యలు తీసుకున్న దేవాదాయ శాఖ అధికారి కందుల వేణుగోపాలరావు తెలిపారు.



## ఆంగరంగ వైభవంగా శ్రీ అనంతగజ గరుడ లక్ష్మీనారాయణ స్వామి వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు

జనసముద్రం న్యూస్ జనవరి 10 ( పామిడి )



పామిడి పట్టణంలోని తగ్గుదేవాలయంలో వెలిసిన శ్రీ అనంత గజ గరుడ లక్ష్మీ నారాయణ స్వామి వారి వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. అభిషేక అర్చనల అనంతరం మూలవిరాట్ స్వామి వారిని గంధం తో అలంకరించారు. వివిధ పుష్ప మాలల తో అలంకరించారు. విష్ణు సహస్ర నామ పారాయణం గవించారు.శ్రీదేవి, భూదేవి సహిత స్వామి వారి ఉత్సవ విగ్రహాలను సుఘంద పుష్పలతో అలంకరించి ప్రాకరోత్సవం గావించి ఉత్తర ద్వార ప్రవేశం కల్పించారు తీర్థ ప్రసాదాలు,అందించారు.దేవాలయాన్ని పూల మాలల తో కనుల పండువ గా అలంకరించారు. స్వామి దర్శనార్థం క్యూ లైన్ల లో భక్తులు వచ్చారు. పామిడి సి ఐ యుగంధర్, యం పి డి ఓ తేజోష్ణ, పంచాయతి కార్యదర్శి గోపాల్, ఆలయ చైర్మన్ కె. సాయి ప్రకాష్, టి డి పి నాయకులు శ్రీనివాస రెడ్డి, ప్రభాకర చౌదరి, ఆలయాల సేవకుడు కె.నారాయణ మూర్తి, విష్ణు సహస్ర నామ పారాయణ సంఘం సభ్యులు పాల్గొన్నారు. అర్చకులు విశ్వనాథ శర్మ వేద మంత్రాల తో పూజలు చేశారు.

## ఈ నెల 16వ తేదీన మండల పరిషత్ సమావేశం ఎంపీడీవో వసంతరావు నాయక్

జనసముద్రం న్యూస్ జనవరి 16 పుల్లలచెరువు ఈనెల 16వ తేదీన ఉదయం 11 గంటలకు స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో పుల్లలచెరువు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరుగుతుందని ఎంపీడీవో వసంతరావు నాయక్ తెలిపారు ఈ సమావేశానికి ఎంపీపీ కందుల వెంకటయ్య అధ్యక్షత వహిస్తారని ఆయన తెలిపారు సమావేశానికి జెడ్ పి టి సి, ఎంపీటీసీలు, సర్పంచులు మండలంలోని అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు. అధికారులు తమ శాఖల కు సంబంధించిన నివేదికలతో హాజరుకావాలని ఆయన కోరారు



## సంక్రాంతి సందర్భంగా దాతలకు గొప్ప అవకాశం

కాశీనగరం అప్పారావు సర్కిల్ జన సముద్రం న్యూస్ జనవరి 10

ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలంలోని ముక్కావారి పల్లి క్రాస్ రోడ్ నుండి 2: 5కీ. మీ దూరంలో అప్పారావు సర్కిల్ కాశీ నగరం నందు ఉన్న జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం నందు సంక్రాంతి సందర్భంగా వృద్ధులకు దివ్యాంగులకు బాలబాలికలకు నూతన వస్త్రాలను అందించు గొప్ప అవకాశాన్ని కల్పిస్తున్నారు అలాగే సంక్రాంతి సందర్భంగా నిత్యావసర సరుకులను శాశ్వత నిత్య అన్నదానం నకు దాతలు అందించుటకు గొప్ప అవకాశాన్ని కల్పిస్తున్నట్లు ప్రతి ఒక్కరూ సేవాభావముతో దయాదాతృ హృదయంతో జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం నందు స్వయంగా సందర్శించి అందించుటకు ప్రత్యేక గొప్ప అవకాశం కల్పిస్తున్నట్లు జీవనజ్యోతి ఆనంద నిలయం బృందం ఒక ప్రత్యేక ప్రకటన ద్వారా తెలిపారు.

## మార్చి 1,2 న శ్రీ శ్రీ అనంతపురం గంగమ్మ దేవత జాతర మహోత్సవ కార్యక్రమం

### గంగమ్మ జాతర వేలం పాట ఆదాయం రూ.19,47,000/-

లక్కిరెడ్డిపల్లె. జనసముద్రం న్యూస్ . జనవరి 10 ఫిబ్రవరి 28, మార్చి1,2 వరకు మూడు రోజుల పాటు భక్త కోటి జన సందోహం నడుమ జరగబోవు శ్రీ శ్రీ అనంతపురం గంగమ్మ దేవత తిరుణాల సందర్భంగా శుక్రవారం నిర్వహించిన వేలంపాటలో రూ.19లక్షల 47 వేలు ఆదాయం వచ్చినట్లు ఆలయ ప్రత్యేక అధికారి శ్రీనివాసులు తెలియజేశారు.జాతర మూడు రోజులు టోల్ గేట్లు రూ.5 లక్షల 70 వేలు , జాతర మూడు రోజులు టెంకాయలు రూ.6 లక్షల 30 వేలు, విడిదినాల తలనీలాలు రూ.5 లక్ష 52వేలు,విడిదినముల యందు పూలదండలు రూ.1 లక్ష 95 వేలు మొత్తం రు.19 లక్షల 47 వేలు ఆదాయం వచ్చినట్లు ప్రత్యేక అధికారి తెలిపారు. జాతర మూడు రోజులు తలనీనాలు, విడి దినముల రోజున అంగళ్లు టోల్ గేట్లు, విడి దినముల రోజున టెంకాయలు పూల సామాగ్రి, విడుదినములను షామియానా సపరేట్ అంగళ్లు కలిపి నాలుగు వేలం పాటలు సరియైన వేలం పాట రానందువలన వాటికి ఈ నెల 17 న తర్వాత వేలం పాటను నిర్వహిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, వేలంపాట దారులు పాల్గొన్నారు.



**జిల్లా కలెక్టరేట్ లో వడ్డే ఓబన్న జయంతి వేడుకలు.**

**వేడుకల ఏర్పాటుపై జిల్లా బి.సి వెల్ఫేర్ ఆఫీసర్ తో చర్చిస్తున్న కులసంఘనేతలు.**

రాయచోటి, జనసముద్రం న్యూస్ జనవరి 10

మొదటితరం స్వాతంత్ర్య సమరయోధుడు,రేనాటియుద్ధవీ రుడు వడ్డేఓబన్న జయంతి జనవరి 11 ను రాష్ట్ర పండుగగా ప్రభుత్వం అధికారికంగా ప్రతియేటా నిర్వహిం చాలని జీ.వో యం.యస్ నెం.5 ను విడుదల చేయడంపై కలసంఘం నేతలు ఆనందం వ్యక్తం చేశారు. గురువారం రోజున అందు కు సంబంధించిన జి.ఒ ను ఆయా జిల్లాల కలెక్టర్లతోబాటు సంబంధిత శాఖాధిపతులకు గవ ర్నర్ ఆదేశా నుసారం ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్.సు రేష్ కుమార్ పేరు మీద రాష్ట్ర ప్రభుత్వం జి.ఒ విడు దల చేసిందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం వడ్డెర్ల పౌరుషా నికి పోరాటానికి సాహసానికి చిహ్నా మైన వడ్డే ఓబ న్న జయంతిని జనవరి నెల 11న జరుపుకోవాలని గెజిట్ లో పొందుపరచడం ద్వారా వడ్డెర్లను గుర్తించి గౌరవించిట్లుగా వారు ఆనందం వ్యక్తంచేశారు.వేడుకలను రాయచోటి జిల్లా కలెక్టర్ కార్యాల యంలో ఉదయం 10 గంటలకు ఏర్పాటు చేస్తున్నట్లు బి.సి వెల్ఫేర్ ఆఫీసర్ కె.సురేష్ బాబు అందు బాటులోని కలసంఘం నాయకు లతో చర్చించి,ఆహ్వానం చేశారు. మరో తెలుగు రాష్ట్రమైన తెలంగా ణ ప్రభుత్వంకూడా ఇదే అంశంపై గతనెలలోనే జి.వొ విడు దలచేసిన విషయం అందరికీ తెలిసిందే

## రాయచోటి నియోజకవర్గం చిరంజీవి యువత అధ్యక్షులు .జనసేన పార్టీ మండల అధ్యక్షుడు జయరాం చిన్నారి

రాయచోటి - జనసముద్రం డైలీ న్యూస్ జనవరి ,10 జయరాం చిన్నారి మాట్లాడుతూ...రామ్ చరణ్ గారు కష్టానికి ప్రతిఫలమే గేమ్ చేంజర్ చిత్రం ఘన విజయమని అన్నారు.అనంతరం థియేటర్ లో కొంతసేపు అభిమానులతో కలసి గేమ్ చేంజర్ చిత్రం మూవీ తిలకించి అభిమానులను అలరించారు.ఈ సినిమా తీయటానికి దర్శకులు, చిత్ర బృందం పడ్డ కష్టాలను వివరిస్తూ ఈ రోజు ప్రపంచంలో భారత దేశానికి ఇంత మాంచి పేరు రావడానికి కష్టపడ్డ చిత్ర బృందానికి దర్శకులకు, సంగీతా విధ్వంసులకి, హీరో రామ్ చరణ్ లకు, ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారుజయరాం చిన్నారి హీరో రామ్ చరణ్ ఉధేసించి మాట్లాడుతుమీరు ఒక మాస్ హీరో నీ చూసి ఉంటారు ఒక స్టార్ హీరో ని చూసి ఉంటారుఒక గొప్ప యాక్టర్ ని చూసి ఉంటారు ఒక గొప్ప డాన్సర్ ని చూసి ఉంటారు ఈ నాలుగు విషయాల పర్ఫెక్ట్ కటౌట్ మా హీరో రాంచరణ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో బుల్లెట్ విజయ్, శివాజీ, ,పగడాల రాజేశ్వర, వెంకటేష్, రెడ్డి ప్రసాద్ నాయుడు,రామాంజలు, బారిగ వేలాది మందీ మెగా అభిమానులు,రామ్ చరణ్ అభిమానులు,చిరంజీవి యువత అధ్యక్షులు జనసైనికులు ,వీరమహిళలు , తదితరులు హాజరయ్యారు.



## మాచర్ల నియోజకవర్గం నిరుద్యోగ యువతకు చక్కని సువర్ణవకాశం

జనసముద్రం న్యూస్, మాచర్ల, జనవరి 10.



మాచర్లలో కక్షలు, కార్పన్యాలు, గొడవలు దూరం చేసి అభివృద్ధి బాట పట్టించేలా మాచర్ల నియోజకవర్గం నిరుద్యోగ కోసం శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి తిరుపతిలోని ప్రముఖ ప్రఖ్యాత కంపెనీ యాజమాన్యంతో చర్చించి వెయ్యి మందికి ఉద్యోగాలు కల్పనకు చేయడం కృషి చేయటం జరిగింది .కావున ఆసక్తి కలిగి నిరుద్యోగ యువకులు ఈ సువర్ణ అవకాశాన్ని ఉపయోగించుకోవాల్సిందిగా కోరడమైనది. పీరియడ్లో ప్రతి ఒక్కరికి భోజన వసతి సదుపాయం కల్పించబడును. టెన్త్, ఇంటర్మీడియట్,ఐటిఐ పూర్తి చేసిన వారికి అర్హతను బట్టి ఒక సంవత్సరం నుండి రెండు సంవత్సరాల వరకు ట్రైనింగ్ ఉంటుంది. ట్రైనింగ్లో ప్రతినెల 12 వేల నుండి 14 వరకు స్టైపెండ్ ఇవ్వబడుతుంది.




## మడగూడ పాఠశాలలో పేరెంట్ టీచర్ మీటింగ్

జన సముద్రం న్యూస్ రిపోర్టర్ గంగారం జనవరి 10 గంగారం మండలం లోని మదగూడ ఎ హెస్ ఎస్స పాఠశాలలో ఈ రోజు పెరెంట్ టీచర్ మీటింగ్ జరిగింది.ఈ మీటింగ్ కు ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ ఈసం నారాయణ పాల్గొన్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధనసరి రాంమూర్తి పాల్గొన్న వారికి కృతజ్ఞతలు.తెలిపారు.గ్రామస్తులు యప వెంకటయ్య.తుడుమ్ దెబ్బ జిల్లా అధ్యక్షులు సువర్ణ పాక వెంకటరత్నం. విద్యార్థులు. తల్లితండ్రులు యూత్.సభ్యులు.తదితరులు పాల్గొన్నారు



## చైతన్య హై స్కూల్ లో నిర్వహించిన ముత్యాల ముగ్గుల పోటీలు

వెల్దండ,జనవరి,11(జనసముద్రం న్యూస్) మన సంస్కృతి,సాంప్రదాయాలకు ప్రతీకలే పండుగలు సంక్రాంతి పర్వదినాన్ని పురస్కారించుకొని చైతన్య హై స్కూల్ కరస్పాండెంట్ దశరథం గౌడ్,ప్రిన్సిపల్ భీమమ్మ ఆధ్వర్యంలో విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది,అనంతరం గెలుపొందిన విజేతకు బహుమతి అందించి,అనంతరం చైతన్య హై స్కూల్ కరస్పాండెంట్ దశరథం గౌడు మాట్లాడుతూ పరిశుభ్రత, ఆరోగ్యం ,అలంకరణల తలపించేవి ముగ్గులు అని అన్నారు.నేటి యువతరం మన ప్రాచీన సంస్కృతి, సంప్ర ‍దాయాలు కొనసాగించేందుకై ఈ పోటీలు నిర్వహిస్తున్నాము అని అన్నారు. ఈకార్యక్రమంలోకృష్ణయ్య ,మల్లేష్,ఫాతిమా బేగం,గీత, లలిత, సీమబేగం, శామీమ్ ,లింగం, మౌనిక,ప్రవళిక తదితరులు పాల్గొన్నారు



## వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి.

జనసముద్రం:ప్రతినిధి పి శ్రీనివాస్.

తిరుమల తిరుపతి దేవస్థానంలో శుక్రవారం వైకుంఠ ఏకాదశినీ పురస్కరించుకుని తెల్లవారుజామున కుటుంబ సమేతంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి. ప్రత్యేక పూజలు నిర్వహించారు.కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలనీ రైతుల ఇంట్లో పంటలు సమృద్ధిగా పండి ఆనందాలు విరాజిల్లాలని తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామిని కోరుతూ ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి తెలిపారు.అనంతరం దేవస్థానం కమిటీ సభ్యులు ఎమ్మెల్యే కుటుంబ సభ్యులను శాలువాతో సత్కరించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేయడం జరిగింది..



## అసంపూర్తిగా ఉన్న భావనలను పూర్తి చేయాలి

జనసముద్రం. ప్రతినిధి పి శ్రీనివాస్. అసంపూర్తిగా ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల భావనం.ఇంటిగ్రేటెడ్ మార్కెట్ భవనాలను వెంటనే పూర్తి చేయాలని బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పత్య నాయక్ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ సందర్బంగా వారు మాట్లాడుతు బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో జూనియర్ కళాశాల భవనానికి రెండు కోట్ల 50 లక్షల రూపాయలు ఇంటిగ్రేటెడ్ మార్కెట్ భవనానికి నాలుగు కోట్ల 50 లక్షలు గత ప్రభుత్వ హాయంలో మాజీ శాసనసభ్యులు జైపాల్ యాదవ్.మంజూరు చేయించి పనులు ప్రారంభించడం జరిగింది. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సుమారు 13 నెలలు కావస్తున్న వాటిని పట్టించుకోపోవడం చాలా బాధకరం. ఇకనైనా గౌరవ శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి. జోక్యం చేసుకొని ఆ పనులను వెంటనే పూర్తి చేసి జూనియర్ కాలేజీ భవనాన్ని,ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డును వినియోగంలోకి తెచ్చి అటు విద్యార్థులకు ఇటు ఆమనగల్లు చిరు వ్యాపారస్తులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేస్తు ఎమోర్వో.వినతి పత్రం అందచేయడం జరిగింది ...ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ చుక్క నిరంజన్ గౌడ్, మాజీ సర్పంచ్ శ్రీను నాయక్, మైనార్టీ నాయకులు సయ్యద్ ఖలీల్,,మాజీ వార్డ్ నెంబర్ వస్పుల సాయిలు, కమటం వెంకటయ్య, సురేందర్ రెడ్డి,యూత్ వింగ్ ప్రెసిడెంట్ దేరంగుల వెంకటేష్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమేష్ నాయక్,ఎనుమల్ల రమేష్,మున్సిపాలిటీ కార్యదర్శి వడ్డెమోని శివకుమార్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు రమేష్ నాయక్, ఉప సర్పంచ్ ప్రశాంత్ నాయక్, ఈశ్వర్ నాయక్, మున్సిపాలిటీ ఎస్సీ సెల్ అధ్యక్షులు లండం యాదయ్య, సైదులు గౌడ్, కొమ్ము ప్రసాద్, జంతుక కిరణ్,నాగిళ్ళ జగన్, వరికుప్పల గణేష్, మహేష్ నేత, శ్రీరాములు,తోట. కృష్ణ యాదవ్,దార యాదయ్య, శివ,బయ్య దేవేందర్, గణేష్ నాయక్, పల్లె గిరి, కుమార్, విక్రమ్,జంగయ్య,మాల్యా నాయక్, మణిపాల్, మహేష్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.



## సంక్రాంతి సంబరాలు

జనసముద్రం న్యూస్ చిన్న శంకరంపేట మండలం జనవారి 10 మెదక్ జిల్లా చిన్న శంకరంపేట మండలం లోని గజగట్లపల్లి ప్రాథమిక పాఠశాలలో సంక్రాతి సంబరాలు ముందస్తుగా విద్యార్థులు, మరియు ఉపాధ్యాయులు, అంగన్వాడీ ఉపాధ్యాయురాలు ఈరోజు సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని విద్యార్థులు, భోగి మంటలు, సంక్రాంతి పండుగను అంగరంగ వైభవంగా జరిపరు. విద్యార్థులు రంగురంగుల ముగ్గులు వేసి సంతోషంతో ఆటపాటలతో ఆనందించారు. మరియు గాలిపటాలు ఎగురవేసి ఆనందించారు. పాఠశాల మొత్తం పండుగ వాతావరణం తలపించింది.





## నూతన సెటిల్ బస్సు సర్వీసులు ప్రారంభించిన ఎమ్మెల్యే కుంభం

యాదాద్రి భువనగిరి జిల్లా జనవరి.10,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ భువనగిరి బస్టాండ్ లో భువనగిరి నుండి ఉప్పల్ రింగ్ రోడ్డు వరకు 6 నూతన సెటిల్ బస్సు సర్వీసులు ప్రారంభించిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.గత నెలలో భువనగిరి బస్టాండ్ ను సందర్శించి ప్రయాణీకులతో,విద్యార్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు.హైదరాబాద్ నుండి వచ్చే బస్సులు భువనగిరి బస్టాండ్ లోపలికి రాకపోవటంతో ప్రయాణీకులకు ఇబ్బంది జరుగుతుందని తెలియజేసారు.వెంటనే ఎమ్మెల్యే స్పందించి మంత్రి పొన్నం ప్రభాకర్ తో ఆర్టిసి అధికారులతో మాట్లాడి 6 నూతన సెటిల్ బస్సు సర్వీసులు ప్రారంబించారు.నూతన బస్సులు ప్రారంభం అయినందున ప్రయాణీకులు విధ్యార్థులు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో యాదాద్రి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి.అవేస్ చిస్తీ,భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పొత్నక్ ప్రమోద్ కుమార్,గోలి పింగల్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్,బెండ శ్రీకాంత్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేష్,మాజీ ఎంపీపీ నరాల నిర్మల,నాయకులు పకీర్ కొండల్ రెడ్డి, నరసింహ, మరియు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# తక్షణం అండర్ పాస్ నిర్మాణం చేపట్టి ప్రజల ప్రాణాలు కాపాడండి



అండర్ పాస్ నిర్మాణం కోసం ఈనెల 20న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న ధర్నాను జయప్రదం చేయండి

–సిపిఎం జిల్లా కార్యదర్శి యండి.జహంగీర్ పిలుపు

యాదాద్రి భువనగిరి జిల్లా జనవరి 10,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భువనగిరి ప్రభుత్వ ఐటిఐ దగ్గర జాతీయ రహదారి దాటడానికి తక్షణం అండర్ పాస్ నిర్మాణం చేపట్టి ప్రజల ప్రాణాలు కాపాడాలని సిపిఎం జిల్లా కార్యదర్శి యండి.జహంగీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అండర్ పాస్ నిర్మాణం కోసం ఈనెల 20న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న ధర్నాకు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.శుక్రవారం రోజున సిపిఎం భువనగిరి మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక టీఎన్జీవో భవన్ భువనగిరిలో అండర్ పాస్ నిర్మాణం చేపట్టాలని రౌండ్ టేబుల్ సమావేశం సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దయాల నర్సింహ అధ్యక్షతన జరగగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జహంగీర్ పాల్గొని మాట్లాడుతూ ఆనాడు పాలకులు రోడ్లు వేస్తున్నప్పుడే ఆ రోడ్లను దాటడానికి అండర్ పాస్ నిర్మాణాలు చేపట్టకపోవడం వల్లనే వందలాదిమంది ప్రజల ప్రాణాలు గాలిలో కలుస్తున్నాయని ఆవేదన వెలుబుచ్చారు.జాతీయ,రాష్ట్రస్థాయి రోడ్ల నిర్మాణం చేపడుతున్నప్పుడు ఆ రోడ్లు దాటి ఇతర గ్రామాలకు ప్రయాణాన్ని ఎట్ల కొనసాగిస్తారని ఒక అంచనాకు ఆనాడే రావలసి ఉండెనని కానీ అది ఏమి పట్టించుకోక రోడ్లు నిర్మాణం చేయడం వల్లనే ఈరోజు 40 గ్రామాల ప్రజలు నానా నరకయాతనపడుతు రోడ్డు దాటుతూ తమ ప్రాణాలు కోల్పోతున్నారని,గాయపడి వికలాంగులుగా మారుతున్నారని దీనితో ఆయా కుటుంబాలు అనేక సమస్యలు,ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం బాధ్యత తీసుకొని భువనగిరి ప్రభుత్వ ఐటిఐ దగ్గర వెంటనే అండర్ పాస్ నిర్మాణం చేపట్టాలని వారు డిమాండ్ చేసినారు.జిల్లా మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొలుపుల అమరేందర్ మాట్లాడుతూ అనేకమంది రైతులు,కూలీలు,విద్యార్థులు,కార్మికులు,ప్రయాణికులు ప్రభుత్వ ఐటిఐ దగ్గర ఉన్న జాతీయ రహదారిని దాటుతూ ప్రమాదాల గురై ప్రాణాలు కోల్పోతున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం అండర్ పాస్ నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేసినారు.ప్రభుత్వము ప్రజల యొక్క ప్రాణాలు కాపాడే కాడ తగిన బాధ్యత తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు.ప్రజల అవసరాల కోసం రోడ్ల నిర్మాణము చేపట్టడం ఎంత ముఖ్యమో ఆ రోడ్లు దాటడానికి కూడా అండర్ పాస్ నిర్మాణాలు చేపట్టడం కూడా అంతే ముఖ్యమని సూచించారు.ఈనెల 20న పార్టీలకతీతంగా అండర్పాస్ నిర్మాణం కోసం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న ధర్నాకు బిఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని పెద్ద ఎత్తున ధర్నాలో మా పార్టీ కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేస్తామని నిర్మాణం చేపట్టే వరకు సిపిఎం,ఇతర పక్షాలు నిర్వహించే ప్రతి కార్యక్రమంలో ముందుంటామని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో భువనగిరి మాజీ జెడ్పిటిసి బీరు మల్లయ్య,బి.ఎస్.పి రాష్ట్ర మాజీ కార్యదర్శి బట్టు రామచంద్రయ్య,తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మ,తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజు,అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ,బిఆర్ఎస్ మండల,పట్టణ అధ్యక్ష,కార్యదర్శులు జనగాం పాండు,కిరణ్ కుమార్,డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్,కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి అన్నంపట్ల కృష్ణ,సిపిఎం భువనగిరి మండల,పట్టణ కార్యదర్శులు పల్లెర్ల అంజయ్య,మాయ కృష్ణ,మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ అబ్బగాని వెంకటేష్,రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి,సిపిఎం నాయకులు కళ్లెం సుదర్శన్ రెడ్డి, కొలుపుల వివేకానందు, కాంగ్రెస్ పార్టీ భువనగిరి మాజీ మండల అధ్యక్షులు చిన్నం శ్రీనివాస్,సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఏదునూరి మల్లేశం, కొండా అశోక్,వనం రాజు,మండల కమిటీ సభ్యులు కొండాపురం యాదగిరి,అండర్ పాస్ నిర్మాణం సాధన కమిటీ కో – కన్వీనర్ మందడి సిద్ధారెడ్డి,సిల్వేరు మధు,ఆయా గ్రామాలకు సంబంధించిన మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు బోనగిరి రాములు, ఎస్. అశోక్, సిహెచ్. వెంకటమ్మ, ఆర్.భాగ్యలక్ష్మి,బి.కొండల్ రెడ్డి, శివకుమార్,కే.వెంకరెడ్డి, సిహెచ్. సత్యనారాయణ ,బి. రాములు,సైదుల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ విద్యార్థులకు గురుకుల ప్రవేశ పరీక్ష మెటీరియల్ పంపిణీ చేసిన గూడూరు సిఐ బాబురావు





మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ జనవరి 10

మహబూబాబాద్ జిల్లా ఎస్పీ శ్రీ సుధీర్ రామ్నాథ్ కేకన్ ఐపీఎస్ ఆదేశాల మేరకు గూడూరు సిఐ బాబురావు కొత్తగూడ మండలం ఓటాయి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను మరియు గంగారాం మండలం తిరుమలగండి గ్రామ పాఠశాల లను సందర్శించి, ఏజెన్సీ ప్రాంత విద్యార్థులు ప్రస్తుత పోటీ ప్రపంచంలో నూతన విద్యా విధానాలను సాంకేతికతను అందిపుచ్చుకోలేక, పట్టణ ప్రాంత విద్యార్థులతో సమానంగా పోటీ పడలేకపోతున్నారు. కార్పొరేట్ స్థాయిలో విద్యను అందిస్తూ, సకల సౌకర్యాలు కల్పిస్తూ, పూర్తి ఉచితంగా హాస్టల్ సౌకర్యంతో విద్యనందించే తెలంగాణ ప్రభుత్వ గురుకుల పాఠశాలలో విద్యనభ్యసించినట్లయితే ఏజెన్సీ విద్యార్థులకు ఎంతగానో మేలు జరుగుతుందని, మంచి విద్యతో ఉన్నత అవకాశాలను అందిపుచ్చుకొని జీవితంలో మంచిగా స్థిరపడేందుకు దోహదం చేస్తుందన్న ఉద్దేశంతో, గురుకుల విద్యాలయాల ఐదవ తరగతి ప్రవేశ పరీక్ష మరియు జవహర్ నవోదయ ఆరవ తరగతి ప్రవేశ పరీక్ష స్టడీ మెటీరియల్ తో పాటు మోడల్ టెస్ట్ పేపర్ల కు సంబంధించిన బుక్స్ ను విద్యార్థులకు ఉచితంగా అందించడం జరిగింది.విద్యార్థులకు పాఠాలు బోధించి, ఆత్మీయ పలకరింపుతో పిల్లల్ని ఉత్సాహపరిచిన సీఐ పుస్తకాల పంపిణీ అనంతరం సిఐ బాబురావు విద్యార్థులకు కాసేపు పాఠాలు బోధించి వారిని కొన్ని జనరల్ నాలెడ్జ్ సంబంధించిన ప్రశ్నలు అడిగి, పిల్లలతో మమేకమై ఉత్సాహపరచడం జరిగింది. ఇచ్చిన మెటీరియల్ బాగా చదువుకొని ప్రవేశ పరీక్ష లో మంచి మార్కులు సాధించి గురుకుల విద్యాలయలలో సీటు సంపాదించాలని విద్యార్థులకు సూచించడం జరిగింది. మీరంతా నిరుపేద కుటుంబ నేపథ్యం కలవారని, మంచిగా చదువుకోవడం వల్ల మాత్రమే మీ యొక్క జీవితాలు ఉన్నతంగా ఉంటాయని, మంచిగా చదివే విద్యార్థులకు మా ప్రోత్సాహం తప్పకుండా అందిస్తామన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్న ఎంఈఓ మరియు పాఠశాల ఉపాధ్యాయులతో మాట్లాడుతూ పోలీస్ శాఖ తరపున పాఠశాలకు, విద్యార్థులకు ఎలాంటి సహాయం కావలసిన అందించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో కొత్తగూడ ఎస్సై కుశ కుమార్, గంగారం ఎస్సై రవికుమార్, ప్రొబెషనరీ ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, జిల్లాలోని పెద్ద వంగర, తొర్రూరు మున్సిపాలిటీలో విస్తృతంగా పర్యటించారు,



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జనవరి 10 మహబూబాబాద్ జిల్లాలో వివిధ మండలాలు పర్యటించారుతెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్, జూనియర్ కాలేజ్ (బాలికలు) ప్రభుత్వ బాలికల ఉన్నత సాంఘిక సంక్షేమ శాఖ (బాలికలు ) వసతి గృహం, కాలేజ్ , మహాత్మ జ్యోతిరావు పూలే టిబిసి డబ్ల్యూ ఆర్, స్కూల్ (బాయ్స్) లలో ఆకస్మికంగా తనిఖీ చేశారు వసతి గృహాలు , కాలేజిలు పాఠశాలలోని తరగతి గదులను, వంట గదులను, స్టడీ రూమ్, స్టాక్ రిజిస్టర్, విద్యార్థులు, ఉపాధ్యాయుల, హాజరు పట్టికలను సందర్శించి తనిఖీ చేశారు, ప్రభుత్వ మెనూ ప్రకారం ఉదయం బ్రేక్ ఫాస్ట్, మధ్యాహ్నం లంచ్, రాత్రి డిన్నర్ లను రుచికరంగా ఏర్పాటు చేయాలని సూచించారు,వంటలు సిద్ధం చేసే సిబ్బంది పరిశుభ్రంగా ఉండాలని సూచించారు, నాణ్యమైన పదార్థాలతో ఆహారం సిద్ధం చేయాలని తెలిపారు,జిల్లాలోని ప్రత్యేక అధికారులు వారికి కేటాయించిన ప్రదేశాలలో అన్ని వసతి గృహాలను నిత్యం తనిఖీలు చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు, విద్యార్థిని, విద్యార్థులకు ప్రతి సబ్జెక్టులో ప్రతిభ కనబరిచే విధంగా విద్యా బోధనలు అందించాలని సూచించారు,తెలంగాణ ప్రభుత్వం విద్యార్థులకు అందించే డైట్ మెనూ ప్రకారం రుచికరమైన వంటకం అందించడం జరుగుతుందని, పరిశుభ్రత పరిరక్షణ పాటించాలని, వసతి గృహాలు పాఠశాలల పరిసరాల్లో సానిటేషన్ క్రమం తప్పకుండా నిర్వహించాలని,పాఠశాలు,వసతి గృహాల హాస్టల్ వెల్ఫేర్ అధికారులు, ప్రిన్సిపల్స్ క్రమం తప్పకుండా షెడ్యూల్ ప్రకారం పిల్లలకు ఆహారం అందించాలని, నిత్యం వైద్య పరీక్షలు నిర్వహించాలని, ప్రతి విద్యార్థులను గమనిస్తూ ఉండాలని సూచించారు, ఈ కార్యక్రమంలో సంబంధిత వార్డెన్లు ప్రిన్సిపల్ తదితరులు అదనపు కలెక్టర్ వెంట ఉన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జనవరి 10మహబూబాబాద్ జిల్లా మండలం అనంతరం గ్రామం ప్రాథమిక పాఠశాల నందు ముందస్తు భోగి సంక్రాంతి పండుగలను ఘనంగా నిర్వహించారు. సందర్భంగా ప్రధానోపాధ్యాయులు పసునూరు విజయకుమార్ మాట్లాడుతూ మా పాఠశాల జిల్లా కేంద్రానికి దూరంగా ఉన్న, కొన్ని వసతులు లేక ఇబ్బంది పడుతున్నాం. కానీ మా పిల్లలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చదువుకు ఆటంకం ఏర్పడకుండా మా పాఠశాల పిల్లలకు ఉన్నదానితోనే చదువు చెబుతూ వారిని ఉత్తీర్ణులుగా తీర్చిదిద్దుతున్నాను. ఈ సందర్భంగా భోగి, సంక్రాంతి, మకర పండగలను పురస్కరించుకొని ఈరోజు మా పాఠశాల నందు విద్యార్థినీ విద్యార్థులు గాలిపటాలు ఎగరవేస్తూ, అమ్మాయిలు ముగ్గుల పోటీలలో పాల్గొని మొదటి బహుమతి సంకీర్తన-పూజిత బృందం గెలుపొందారు. ఈ బహుమతులను జనవరి 26 తారీకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు అందజేయడం జరుగుతుంది. అదేవిధంగా మా పాఠశాలకి అవసరమైన మౌలిక సదుపాయాలు అనంతరం గ్రామ యువకులు అందిస్తామని హామీ ఇచ్చారు వారికి ధన్యవాదాలు. ముగ్గుల పోటీలు కార్యక్రమంలో ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ మహబూబాద్ జిల్లా కోఆర్డినేటర్ భూక్యా స్రవంతి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు, విద్యార్థిని విద్యార్థులకు అట పాటలతో, పిల్లలకు బొమ్మలు గీయించి, పిల్లలతో చక్కగా చివరి రోజు సంక్రాంతి పండుగ పొందస్తు వేడుకలు నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీ, గాలిపటం ఎగిరే వేసే కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పసునూరు విజయకుమార్, శ్రీనివాసరావు, రాజేందర్, సురేష్, అనుష, రమ్య మరియు పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొని ముందస్తు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ ఆనందంగా గడిపారు.



# వైభవంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు

## -ఉదయం ఐదు గంటల నుండి వైకుంఠ ద్వార దర్శనం

## -పెద్ద సంఖ్యలో దర్శించుకున్న భక్తులు

జన సముద్రం న్యూస్ ,కోహెడ జనవరి 10: (కోహెడ ప్రసాదరావు)



సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంలో ని శ్రీ సీతారామచంద్రస్వామి పార్వతీ రాజరాజేశ్వర స్వామి వారల దేవస్థానం హరిహర క్షేత్రం లో శుక్రవారం ముక్కోటి ఏకాదశి పర్వదినాన్నే పురస్కరించుకొని వైకుంఠ ద్వార దర్శనాన్ని ఏర్పాటు చేయగా భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు. అర్చక నిర్వహకులు బ్రహ్మశ్రీ డా.కోహెడ ప్రసాదరావు శర్మ ఆధ్వర్యంలో ఉదయం ఐదు గంటలకు స్వామివారి కి హారతితో మేల్కొలుపు పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ధనుర్మాస ప్రత్యేక పూజల్లో భాగంగా తిరుప్పావై పాశుర పఠనం గావించారు. శ్రీ సీతారామచంద్రస్వామి విగ్రహమూర్తులను మంటపములో ఉంచి ఉత్తరద్వారాన్ని తీర్చిద్దగా, ఆ ద్వారము గుండా భక్తులు పెళ్లి స్వామి వారిని దర్శించుకున్నారు. గత ఆరు మాసముల నుండి యోగ నిద్రలో ఉన్న విష్ణు మూర్తి నిద్ర నుండి మేల్కొని తన ద్వారం గుండా వచ్చే భక్తులను చూసి అనుగ్రహిస్తారన్న పురాణ గాథల నేపథ్యంలో భక్తులు ఉత్తర ద్వారం ద్వారా స్వామివారిదర్శించుకొని తరించారు. అలాగే శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా రుద్రాభిషేక పూజలు నిర్వహించారు. భక్తులు ఉదయము నుండే స్వామివారి ఆలయమునకు చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అత్యంత భక్తితో ప్రపత్తులతో స్వామివారి పూజా కార్యక్రమాల్ని భక్తుల నిర్వహించుకున్నారు. పెద్ద సంఖ్య లో భక్తులు ఆలయంలో తమ గోత్రనామాలతో ప్రత్యేక పూజా కార్యక్రమాల్ని నిర్వహించి దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించే దర్శించుకున్న వారిలో మండల డిప్యూటీ తాసిల్దార్ దేవేంద్ర గ్రామంలోని వివిధ మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, గ్రామ పెద్దలు, మహిళలు వున్నారు.



# నవోదయ స్కూల్లో ముగ్గుల పోటీలు.

జనవరి 10 (జనసముద్రంన్యూస్ చింతపల్లి). చింతపల్లి మండల పరిధిలోని కుర్మేడ్ ఎక్స్ రోడ్ లో గల నవోదయ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో శుక్రవారం రోజు సంక్రాంతి పండుగ సందర్భంగా విద్యార్థినిలకు ముగ్గుల పోటీలకు పాటు విద్యార్థులకు గాలిపటాల పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనంతల జంగయ్య గౌడ్ బహుమతులు అందజేశారు. అదేవిధంగా ఈరోజు సంక్రాంతి పండుగ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు చాలా ఉత్సాహంగా భోగి మంటల కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు వంశీకృష్ణ ,సంధ్యారాణి నజియా ,మాలతి ,కావ్య, జూమ్రీ, మమత అమ్రిన్ ,శివమణి, శివాని ,తదితరులు పాల్గొన్నారు



# బ్రాహ్మణపల్లి పాఠశాలలో ఘనంగా ముందస్తు సంక్రాంతి వేడుకలు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జనవరి 10

మహబూబాబాద్ జిల్లాలో ప్రాథమికోన్నత పాఠశాల బ్రాహ్మణపల్లి లో ముందస్తు సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. 11వ తేదీ నుంచి పాఠశాలలకు సంక్రాంతి సెలవులు ప్రకటించిన నేపథ్యంలో పాఠశాలలో సంక్రాంతి పండుగ సందర్భంగా విద్యార్థులకు ముగ్గుల పోటీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధరావత్ భద్రు గారు మాట్లాడుతూ పండుగలు ప్రజల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతాయని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఈ సమయంలో ప్రజలందరికీ పంట చేతికి వస్తుందని ఆ ఆనందంలో సంక్రాంతి పండుగను ప్రజలు ఆనందంగా జరుపుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి మౌనిక, మాడిశెట్టి సూర్య ప్రకాష్, జి పవన్ రాజ్, వి శ్రీదేవి, బి కృష్ణమూర్తి, రాచకొండ ఉపేందర్,కుప్పం సూర్యతేజ, భానోత్ శంకర్, గిద్దే శృతి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# రజకులను కించపరిచేలా మాట్లాడిన చిట్టిబాబును అరెస్టు చేయాలి

## రజక సంఘం ఆద్వర్యంలో శంకరపట్నంలో చిట్టిబాబు దిష్టి బొమ్మ దగ్ధం

జనసముద్రం న్యూస్:(జనవరి 10)

హుజురాబాద్ ప్రతినిధి.న్యూస్ ఛానల్ 24/7 టీవీ డిబేట్లో రజకులను హేళన చేసే విధంగా చులకన భావంతో మాట్లాడిన సినీ రాజకీయ విశ్లేషకుడు త్రిపురనేని చిట్టిబాబు దిష్టిబొమ్మను కరీంనగర్ జిల్లా శంకరపట్నంలో రజక సంఘం ఆధ్వర్యంలో దగ్ధం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రజకులను కించపరిచేలా టీవీ డిబేట్లో మాట్లాడిన చిట్టిబాబును వెంటనే అరెస్టు చేయాలని రజక జాతికి చిట్టిబాబు వెంటనే భహిరంగ క్షమాపణ చెప్పాలని,అలగే 24/7 న్యూస్ చానెల్ కూడా దీనికి భాధ్యత వహించి వారి చానెల్లో చిట్టి బాబుతో క్షమాపణలు చెప్పించాలని లేనిపక్షంలో రాష్ట్రస్థాయిలో నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అవసరమైతే చిట్టిబాబు పై భౌతిక దాడులు చేసేందుకు కూడా వెనకాడేది లేదని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ నాంపల్లి శంకరయ్య మండల ప్రధాన కార్యదర్శి కల్లెపెల్లి క్రాంతికుమార్,కోశాధికారి రాసమల్ల శ్రీనివాస్,ఉపాధ్యక్షులు కల్లెపెల్లి కిరణ్,రాసమల్ల ఎల్లయ్య,ప్రచార కార్యదర్శి నేరేళ్ల సంతోష్,నాంపల్లి వెంకటేష్,చిర్ర సంపత్,నాయకులు కల్లెపెల్లి కనకయ్య,రాసమల్ల సమ్మయ్య, రాచర్ల వెంకటేశం, మునిగంటి ఐలయ్య,ముప్పు కూమార్,పాంద్రాల మహేష్, పావురాల రవి,నాంపెల్లి సతీష్, బిక్షపతి,అంజి తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక పూజలు నిర్వహించిన కార్పొరేటర్ సునీత రాము యాదవ్

మల్కాజ్గిరి జనసముద్రం న్యూస్ 10:

వైకుంఠ ఏకాదశి పర్వదిన సందర్భంగా న్యూ మీర్జాలగూడ లోని వెంకటేశ్వర స్వామి దేవాలయంలో గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ వెంకటేశ్వర స్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ స్వామి వారి అనుగ్రహంతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సిరిసంపదలతో వర్ధిల్లాలని కోరుకుంటున్నట్టు తెలిపారు.

ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు



రాము యాదవ్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి జానారెడ్డికి స్వాగతం పలికిన తంగళ్ళపల్లి రవికుమార్





యాదాద్రి భువనగిరి జిల్లా జనవరి. 10,
భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్

భువనగిరి పట్టణ పరిధిలోని స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని దర్శించుకోవడానికి విచ్చేసిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రి కుందూరు జానారెడ్డికి స్వాగతం పలికిన పిసిసి డెలిగేట్ సభ్యులు తంగళ్ళపల్లి రవికుమార్. మాజీమంత్రి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తులాభారంలో బంగారం సమర్పించడం జరిగింది.

వారితోపాటు ఉమ్మడి నల్లగొండ జిల్లా జెడ్పీ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి ఉన్నారు.

## ఆర్డీవో ను మర్యాదపూర్వకంగా కలిసిన జర్నలిస్ట్ సంఘం నేతలు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ జనవరి 10

మహబూబాబాద్ జిల్లాలో ఇటీవల నూతనంగా నియమితులైన టియుడబ్ల్యూజే హెచ్-143 అర్బన్ కమిటీ నాయకులు శుక్రవారం మహబూబాబాద్ ఆర్డీవో కృష్ణవేణి ని మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. అర్బన్ కమిటీ నాయకులకు ఆర్డిఓ శుభాకాంక్షలు తెలిపారు.

ఈకార్యక్రమంలో అధ్యక్షులు హనుమాండ్ల రామకృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి కరుణాకర్, ఉపాధ్యక్షులు రాసూరి లక్ష్మణ్, అమ్మటి వెంకన్న, కోశాధికారి తప్పెట్ల రాజు, సహాయ కార్యదర్శులు గుంటి శ్రీధర్, బండి రాజ్



కుమార్, జర్నలిస్ట్ దొంతు పురుషోత్తం పాల్గొన్నారు.

## ప్రత్యేక పూజలు నిర్వహించిన బొక్క జైపాల్ రెడ్డి





యాదాద్రి భువనగిరి జిల్లా
జనవరి. 10,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్

బీబీనగర్ మండలం రహీంఖాన్ గూడెం గ్రామంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన బీబీనగర్ మండల మాజీ రైతుబంధు సమితి కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి. ఈ సందర్భంగా బొక్క జైపాల్ రెడ్డి మాట్లాడుతూ ఏడాదికి 24 ఏకాదశలో వస్తాయి సూర్యుడు ఉత్తరాయణనికి మారే ముందు వచ్చే ధనురాస్మ శుద్ధ ఏకాదశినే వైకుంఠ ఏకాదశి లేదా ముక్కోటి ఏకాదశి అని అంటారని వారు అన్నారు. బీబీనగర్ మండల ప్రజలని దేవుని ఆశీస్సులతో చల్లగా దీవించాలని మనసారా కోరుకుంటున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కొలను దేవేందర్ రెడ్డి,బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి,మాజీ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు మంచాల రవికుమార్,ఆలయ కమిటీ చైర్మన్ పంజాల విజయ్ కుమార్ గౌడ్,బిఆర్ఎస్వి జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కి నగేష్,మునుకుంట్ల సత్యనారాయణ గౌడ్ తదితరులు ఉన్నారు

## హుజూర్ నగర్ నియోజకవర్గ యూత్ లీడర్ యాసారపు బాబు వారి ఆధ్వర్యంలో ఏపూరి సోమన్నకు ఘనంగా సన్మానించినారు

జనసముద్రం న్యూస్ జనవరి 11

హుజూర్నగర్ నియోజకవర్గ ఆర్సి అలవాల రవికుమార్ ఫిబ్రవరి ఏడవతారీఖున హైదరాబాదులో జరగనున్న వేయిగంతుల మరియు లక్ష డబ్బుల కార్యక్రమంలో నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుంచి మాదిగలు హుజూర్నగర్ పట్టణంలోని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును రాష్ట్రంలో అమలు చేయాలని డిమాండ్ తో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని వివిధ గ్రామాలలోని మాదిగలు వేల సంఖ్యలో పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమానికి ఏపూరి సోమన్న తన ఆట పాటలతో వర్గీకరణ ఉద్దేశాన్ని నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో పట్టణ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు చింత్రియాల నాగయ్య ప్రధాన కార్యదర్శి నియోజకవర్గ ఇన్చార్జి బచ్చల గురు ప్రసాద్ అంబేద్కర్ కమిటీ యూత్ అధ్యక్షుడు మీసాల శరత్ కౌన్సిలర్ కస్తాలశ్రవణ్ మాజీ జెడ్పిటిసి గల్లా వెంకటేశ్వర్లు



మంద వెంకటేశ్వర్లు పల్లె క్రాంతి లక్ష్మయ్య ఎం జె ఎఫ్ అధ్యక్షుడు ముగ్గు ఇస్మాన్ తదితరులు పాల్గొన్నారు

## మండల స్థాయి ముగ్గుల పోటీ లు

**-పాల్గొన్న 58 మంది మహిళలు**
**-రామచంద్రాపూర్ దక్కిన ప్రథమ బహుమతి**

జనసముద్రం న్యూస్ కోహెడ జనవరి 10 : సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంలో మండల స్థాయి ముగ్గుల పోటీలు శుక్రవారం వైభవంగా జరిగాయి.

బీసీ,రవాణాశాఖా మాత్యులు పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మంద ధర్మయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని నిర్మల-జయరాజు,వైస్ చైర్మన్
భీంరెడ్డి తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలోఈ ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు.

మండల స్థాయి సంక్రాతి ముగ్గుల పోటీల్లో మండలంలోని వివిధ గ్రామాల నుండి 58 మంది మహిళలు పాల్గొన్నారు. మండల కేంద్రంలోని దుకాణాల సముదాయం ముందు గల విశాలమైన స్థలంలో ఈ సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. మహిళలు వివిధ రకాల సంక్రాంతి ముగ్గులను అందంగా తీర్చే చెప్పారు. సంక్రాంతి





పండుగ, సంస్కృతి గ్రామీణ ప్రాంతంలోని సంక్రాంతి సంబరాలను ప్రతిబింబించే విధంగా ముగ్గులతో చూడముచ్చటగా మహిళలు తీర్చేదిద్దడం ఆకట్టుకుంది. సంక్రాంతి ముగ్గుల పోటీలలో న్యాయ నిర్ణేతలు గా కోహెడ మండల తహసీల్దార్ సురేఖ పరిశీలించి, ముగ్గురిని విజేతలుగా ఎంపిక చేసి వారికి ప్రత్యేక బహుమతులను అందించారు. మొదటి బహుమతి రామచంద్రా పూర్ గ్రామానికి చెందిన మహిళలకు అలాగేద్వితీయ బహుమతి శ్రీరాముల పల్లి చెందిన మహిళలకు తృతీయ బహుమతి కోహెడ కు చెందిన మహిళలకు లభించింది. ఈ ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మండల నాయకులు, మహిళా సమాఖ్య సంఘాల నాయకులు, మండల అధికారులు,

ఈ కార్యక్రమానికి హాజరైన మిగతా మహిళలు, ప్రజా సంఘాల నాయకులు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,ప్రజలకు పత్రికా విలేకరులు, పోలీస్ సిబ్బందికి నిర్వాహకులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## మోకాళ్ళతో మెట్లెక్కి ఏడుకొండల వెంకన్న దర్శించుకున్న:డా. బీ. మురళీ నాయక్,

**- మానుకోట ప్రజలపై బాలాజీ ఆశీస్సులు ఉండాలి.**
**- ప్రజలకు మరింత సేవచేసే బలమివ్వు స్వామీ**
**- శ్రీవారి సన్నిధిలో మానుకోట ఎమ్మెల్యే మురళీ నాయక్**
**-డా. బీ. మురళీ నాయక్,శాసనసభ్యులు,**

మహబూబాబాద్. జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ జనవరి 10

మహబూబాబాద్ జిల్లా తిరుపతి పుణ్యక్షేత్రం. మానుకోట ప్రజలు సుఖసంతోషాలతో విరాజిల్లలని అందుకు తిరుపతి వెంకన్న ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే డా. బీ. మురళీ నాయక్ ఆకాంక్షించారు. వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా శుక్రవారంనాడు తిరుపతి బాలాజీ సన్నిధిలో సకుటుంబసమేతంగా మొక్కులు తీర్చుకున్నారు. ప్రజలకుమరింతసేవచేసేబలమివ్వాల ని కష్టతరమైన మెట్లమార్గంలో మోకాళ్లపై మెట్లు ఎక్కి తన భక్తిప్రవత్తతను చాటుకున్నారు.

ఈసందర్భంగా ఎమ్మెల్యే మురళీ నాయక్ మాట్లాడుతూ ఈరోజు శ్రీ మహావిష్ణువు గరుడ వాహనదారుడై ముక్కోటి దేవతలతో భూలోకానికి దిగివచ్చి భక్తులకు దర్శనమిస్తాడని అన్నారు. ఇంతటి విశిష్టత కలిగిన ఈరోజు నానియోజకవర్గ ప్రజలు పాడిపంటలతో పచ్చగా ఉండాలని ఆర్థికంగా పురోగమించాలని భగవంతుణ్ణి వేడుకున్నానన్నారు.





మానుకోట అభివృద్ధికోసం అహర్నిశలూ కృషిచేస్తున్న నేను నాకోసం పనిచేసిన ప్రతికార్యకర్తనూ కంటికి రెప్పలా కాపాడుకుంటానని అన్నారు. కష్టాలూ కన్నీళ్లు, పేదరికం నుండి స్వశక్తితో ఎదిగి ఎమ్మెల్యే స్థాయికిఎదిగిననాకు ప్రజాలసమస్యలు తెలుసన్నారు. విధ్వంసపు పాలననుండి విముక్తి పొందిన మానుకోటలో మౌళికవసతులకల్పనతో పాటు విద్యాకేంద్రంగా, వాణిజ్యపరంగా అభివృద్ధి పరిచే ప్రణాళికలు రచిస్తున్నానన్నారు. మురళీ నాయక్ అంటే కడుపునొప్పితో, కళ్ళమంటతో రోజూ.. ఎక్కడెక్కడో బెర్నాల్ రాసుకునే బ్యాడ్ బ్యాచ్ కునేనుచేస్తున్న అభివృద్దే చెంపపెట్టని ఎద్దేవాచేశారు. నాకల అయిన ముడా ఏర్పాటుచేసి మానుకోటను బంగారుకోటగా మారుస్తానని ప్రతినబూనారు. సంక్షేమపథకాలఅమలులోపారదర్శకంగావ్యవహరి స్తూ అన్నివర్గాల అభ్యున్నతికి కృషిచేస్తున్నానన్నారు. ప్రతి కార్యకర్త, పార్టీ శ్రేణులు అంతాకలిసి గడపగడపకూ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాల అమలు తీరును తెలియజెయ్యాలన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ క్లీన్ స్వీప్ చెయ్యాలని ఆదిశగా పార్టీ నాయకులు కదంతొక్కాలని పిలుపునిచ్చారు. మహబూబాబాద్ అంటే ఒక నియోజకవర్గమే కాదని అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్ గా మార్చి తెలంగాణకే మకుటాయమానంగా మార్చి చరిత సృష్టిస్తాణ్ణని అన్నారు.

## డి ఓ డబ్ల్యు జిల్లా నూతన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా పగిడిపాల తిరుపతమ్మ, ఊకె పద్మ ఎన్నిక

**- మహిళలకు నెలకు 2500 ఇస్తానన్న హామీని వెంటనే అమలు చేయాలి..**
**- పిఓడబ్ల్యు జిల్లా విలీన సమావేశంలో అధ్యక్ష నూతన అధ్యక్ష కార్యదర్శులు పగిడిపాల తిరుపతమ్మ, ఊకే పద్మల డిమాండ్**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జన సముద్రం న్యూస్ జనవరి 10

మహబూబాబాద్ పట్టణ పరిధిలో జిల్లాలోని రెండు ప్రగతిశీల మహిళా సంఘాల ( పి ఓ డబ్ల్యు ) విలీన సమావేశం ఈరోజు మహబూబాబాద్ బట్టు అంజయ్య భవన్లో జరిగింది. ఈ సమావేశంలో రెండు సంఘాలను విలీనం చేస్తూ తీర్మానం చేసుకోవడం జరిగింది. సంఘం నూతన జిల్లా అధ్యక్షురాలుగా పగిడిపాల తిరుపతమ్మ, నూతన ప్రధాన కార్యదర్శిగా ఊకె పద్మలను ఎన్నుకొన్నారు. ఈ సందర్భంగా తిరుపతమ్మ,పద్మలు మాట్లాడుతూ




కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు మహిళలకు నెలకు 2500 ఇస్తామని చేసిన వాగ్దానాన్ని అధికారంలోకి వచ్చి 14 నెలలు గడుస్తున్నా ఇంతవరకు అమలు చేయలేదని, వెంటనే దానిని అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని వారు ఆరోపించారు. మహిళల నెలవారి 25 వందల రూపాయలతో పాటు మిగతా హామీలన్నిటిని అమలు చేయాలని కోరుతూ ఫిబ్రవరి 20న జరుగు చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ఆ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు.

ప్రగతిశీల మహిళా సంఘాల రాష్ట్ర స్థాయి విలీన సభ 24-1-2025న మంచిర్యాల పట్టణంలో జరగబోతున్నదని ఆ విలీన సభను విజయవంతం చేయాలని తిరుపతమ్మ పద్మలు కోరారు. ఈకార్యక్రమంలో పిఓడబ్ల్యు జిల్లా ఉపాధ్యక్షులు బట్టుబిన్నమ్మ, గుజ్జు కృష్ణవేణి, బొల్లం సోమక్క, ఉపేంద్ర సహాయ కార్యదర్శులు ఎండి కవిత, వజ్జ సమ్మక్క, పొన్నం రమ పీఓడబ్ల్యూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఆగబోయిన నర్సక్క, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిన్నం లక్ష్మి తుడుం అనురాధ జిల్లా కార్యవర్గ సభ్యులు సుజాత, శివ్వారపు శారద,రమణ తదితరులు పాల్గొన్నారు..

## అల్ఫోర్స్ జీనియస్ స్కూల్లో ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు









జనసముద్రం న్యూస్ (కరీంనగర్ ప్రతినిధి)

సంక్రాంతి పండుగను ఘనంగా జరుపుకున్నారు. పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, మరియు సిబ్బంది కలిసి సంప్రదాయ పద్ధతిలో పండుగను నిర్వహించారు.

ఈకార్యక్రమంలోపాఠశాలప్రాంగణంసంప్రదాయం గా అలంకరించబడింది. బొమ్మల కొలువు, ముగ్గుల పోటీలు,హారికథలు,సంస్కృతికకార్యక్రమాలు ప్రధాన ఆకర్షణలుగా నిలిచాయి. విద్యార్థులు, టీచర్లు అందరూ సంప్రదాయ వస్త్రధారణలో పాల్గొని ఉత్సవాన్ని మరింత శోభాయమానంగా మార్చారు.

సంక్రాంతి పండుగకు సంబంధించిన వివిధ కార్యక్రమాలలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ముఖ్యంగా కైట్స్ ఫ్లయింగ్, చింతాకాయల పచ్చడి తయారీ, మరియు జానపద గీతాలతోపాటలప్రదర్శనలుఅందరినిఆకట్టుకున్నాయి

. ఈ సందర్భంగా పాఠశాల ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత అయిన డాక్టర్ వి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ,"సంస్కృతి,సంప్రదాయాల పరిరక్షణకు ఇలాంటిపండుగలు చాలా ముఖ్యమైనవి. విద్యార్థుల్లో బంధుత్వం, ఆనందం, మరియు సంస్కృతి పట్ల గౌరవం పెంచడానికి ఈ తరహా కార్యక్రమాలు ఉపయోగపడతాయి" అని పేర్కొన్నారు.

కార్యక్రమం విజయవంతం చేయడానికి తోడ్పడిన ప్రధానోపాధ్యాయురాలు ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు మరియు తల్లిదండ్రులను పాఠశాల యాజమాన్యం ప్రత్యేకంగా అభినందించింది.

# కుర్మేడ్ ,గొల్లపల్లి గ్రామలలో ముక్కోటి ఏకాదశి వేడుకలు.

జనవరి 10 జనసముద్రంన్యూస్ చింతపల్లి : చింతపల్లి మండల పరిధిలోని కుర్మేడ్ గ్రామంలో శుక్రవారం ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని ఉత్తర ద్వారా దర్శనం ఏర్పాటు చేయగాదర్శించుకున్నభక్తులు.శ్రీసీతారామచంద్రస్వామివిగ్రహమూర్తులనుఆంజనేయస్వామిమంటపము లో ఉంచి ఉత్తర ద్వారాన్ని తీర్చిద్దగా, ఆ ద్వారము గుండాభక్తులు వెళ్లి స్వామి వారిని దర్శించుకున్నారు. అదేవిధంగా గొల్లపల్లి గ్రామంలోని ఆంజనేయ స్వామి దేవాలయంలో ఈరోజు ఆంజనేయ స్వామి అభిషేకం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ గౌని సత్తయ్య, వైస్ చైర్మన్ నాదిరి సత్యనారాయణ, ఆలయం మాజీ కమిటీ సభ్యులు శేఖర్ ,నరసింహ ,మాజీ ఎంపీటీసీ



సోమప్ప ,గుర్రం వెంకటరమణ, గౌని రమేష్, కర్నాటి నవ చందు, కానుగుల రామకృష్ణ ,శివకుమార్ ,చింటూ, అనిల్ నక్కనమోని పరమేష్



, అనంతుల శ్రీకాంత్ ,కాటం, గణేష్, శివ, జంగయ్య ,శ్రీను,తదితరులు పాల్గొన్నారు

# శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలో పాల్గొన్న గోలి ప్రణీత పింగల్ రెడ్డి దంపతులు





యాదాద్రి భువనగిరి జిల్లా జనవరి.10,
భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ :
బీబీనగర్ మండలం రహీంఖాన్ గూడెం గ్రామంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా అన్నవరం వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి ప్రణీత పింగల్ రెడ్డి దంపతులు. ఈ కార్యక్రమంలో మండల మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు మంచాల రవికుమార్,ఆలయ కమిటీ చైర్మన్ పంజాల విజయ్ కుమార్ గౌడ్,రావుల నవీన్(ఈనాడు),నాయకులు పంజాల బాలరాజు గౌడ్, మునుకుంట్లసత్యనారాయణ,తుమ్మల నరసింహారెడ్డి, ఎలిమినేటి సుమన్ రెడ్డి,నెల్లుట్ల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వకుంటే మరో ఉద్యమమే

**- సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు నందిరామయ్య**
**- జన్నారం మండలంలో నిరసన ర్యాలీ**

ఖానాపూర్ నియోజకవర్గం
జనసముద్రం న్యూస్ జనవరి 10
జన్నారం మండలంలోని చింతగూడెం గ్రామంలో ఇళ్ల స్థలాలకోసం వేసుకున్న టెంటును పోలీసులు వచ్చి దౌర్జన్యంగా తీసివేయడాన్ని నిరసిస్తూ, వెంటనే ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ జన్నారం మండల కేంద్రంలో జాతీయ రహదారిపై ప్రదర్శనగా వెళ్లి తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేయడం జరిగింది,వారం రోజుల్లోగా తాసిల్దార్ ఇళ్ల స్థలాల సమస్యపై పరిష్కారం చేయకాకుంటే ప్రజలు తీసుకునే నిర్ణయానికి ప్రభుత్వ అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటది అని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు నందిరామయ్య అన్నారు

గత మూడు రోజులుగా పాపమ్మగూడ భగత్సింగ్



నగర్ 81/1 వ సర్వే నెంబర్ లోని 20 ఎకరాల ప్రభుత్వ భూమిని ఇండ్ల స్థలాల కోసం కేటాయించి వెంటనే ఇందిరమ్మ పథకంలో ఇల్లు నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ గత మూడు రోజులుగా అట్టి స్థలములో పాపమ్మ కూడా భగత్ సింగ్ నగర్ చెందిన పేదలు బైటాయింపు చేయడం జరిగింది. ఇది గమనించిన పోలీసులు బలవంతంగా తొలగించడం జరిగింది ఈ చర్యకు నిరసనగా ఇండ్ల స్థలాలు ఇందిరమ్మ పథకంలో సాంక్షన్ చేసి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో జన్నారం మండల కేంద్రంలో ప్రదర్శన నిర్వహించి ధర్నా చేపట్టడం జరిగింది. ధర్నా శిబిరానికి వచ్చిన తాసిల్దార్ వారం రోజుల్లో జాయింట్ సర్వే కోసం లెటర్ పంపి అధికారులకు లెటర్ పంపించి సమస్యను పరిష్కరిస్తామని ఇండ్లు లేని పేదలందరిని సర్వే ద్వారా గుర్తించి ఇందిరమ్మ పథకంలో ఇల్లు నిర్మించి ఇస్తామని ఆయన ప్రజలకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ యొక్క ధర్నా ప్రదర్శన కార్యక్రమములో జిల్లా కార్యదర్శి జాడి దేవరాజ్, జిల్లా నాయకుడు పురం శెట్టి బాపు, పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షుడు, సికిందర్ గ్రామ నాయకులు కొండుకూరి భాస్కర్, పోడేటి మల్లేష్,కుచనపల్లి రజిత, కొల్లూరి చిన్నక్క, వేల్పుల రాజేష్,కుందూరు లక్ష్మీరాజం కొండుకూరి రాజు నాతర శ్రీనివాస్ జంగిల్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేరేడుమెట్ : సంక్రాంతికి ఊరెళ్తున్నారా.. తస్మాత్ జాగ్రత్త..!






మల్కాజ్గిరి జనసముద్రం న్యూస్ 10:
సంక్రాంతిపండుగకుప్రజలు సెలవులనుపురస్కరించుకొని సొంత ప్రాంతాలకు, వెళుతున్న నేపథ్యంలో వారిని అప్రమత్తం చేయడానికి నేరేడ్మెట్ పోలీసులు ఆటోల ద్వారా విస్తృత ప్రచారాన్ని ప్రారంభించారు. దొంగతనాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను మైక్ ద్వారా కాలనీలో తిరుగుతూ ప్రచారం ప్రారంభించారు. పండగకు ఊరెళ్లే వారు తమ విలువైన వస్తువుల్ని ఇళ్లలో భద్రపరచవద్దని, తమ ఇంటిపై ఒక కన్నేసి ఉంచేలా పక్కింటికి వారికి సమాచారం ఇవ్వాలని కోరారు. దీనికి తోడు మరిన్ని జాగ్రత్తలు వివరిస్తూ ఆటో అన్ని వీధుల్లో ప్రజల్ని కాలనీలలో అప్రమత్తం చేస్తుందని నేరేడుమెట్ సీఐ సందీప్ కుమార్, ప్రజలకు సూచనలు చేశారు.

# జన్నారం మార్కెటింగ్ కమిటీ వైస్ చైర్మన్ ను ఘనంగా సన్మానించిన మైనార్టీ నాయకులు

ఖానాపూర్ నియోజకవర్గం,
జనవరి 10, (జనసముద్రం న్యూస్)
జన్నారం మార్కెటింగ్ వైస్ చైర్మన్ గా సయ్యద్ ఫసీఉల్లా ను, మండలంలోని మసీదులో మైనారిటీల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. భవిష్యత్తులో అనేక ఉన్నతమైన పదవులు పొంది మంచి పేరు సంపాదించాలన్నారు. ముఖ్యంగా మైనారిటీలను గుర్తించి వైస్ చైర్మన్ పదవి ఇచ్చినందుకు ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ కు ధన్యవాదాలు తెలిపారు. రైతులకు అందుబాటులోఉండివారిసమస్యలు పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ అధ్యక్షులు మహమ్మద్ మోయుద్దీన్, ఉపాధ్యక్షులు సాబీర్ పాషా, మాజీ ఎంపీటీసీ ఎం డి రియాజుద్దీన్, పిఎసిఎస్ డైరెక్టర్ సాదుపాషా, ఏఎంసీ మాజీ డైరెక్టర్



ఎంఏ రజాక్ , పొనకల్ మాజీ ఉప సర్పంచ్ మోసిన్ షా ఖాన్, రియాసత్ అలీ, సుల్తాన్, ఫసియుద్దీన్, ఎం ఏ రషీద్, ఎస్.కె కాజా మొయినద్దీన్, బషారత్ అలీ, ఎస్.కె ఇమ్రాన్, ఎండి ఆరిఫ్, పాషా తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఓసి చెక్కును అందజేసిన ఎమ్మెల్యే కుంభం

యాదాద్రి భువనగిరి జిల్లా జనవరి.10,
భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్
బీబీనగర్ మండలం రాయరావుపేట గ్రామానికి చెందిన కలకొండసంతోష్ కుమార్ కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు.వారికి వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ.2,50,000/- (రెండు లక్షల యాభై వేల రూపాయాలు) ఎల్ఓసి చెక్కును అందజేసిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్,పిఎసిఎస్ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్,భువనగిరి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బద్దం వాసుదేవ రెడ్డి,ప్రధాన



కార్యదర్శి సోమ శివకుమార్,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉడత నవీన్ కుమార్,రంగోల్ల వంశీ ముదిరాజ్,సతీష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వెంకటేశ్వర స్వామి వైభవం, విష్ణు సహస్రనామ పారాయణం







మల్కాజ్గిరి జనసముద్రం న్యూస్ జనవరి 10: ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా ఆనంద్ బాగ్ బృందావన్ గార్డెన్స్ లో శ్రీ వెంకటేశ్వర స్వామి వైభవోత్సవం లో భాగంగా సుప్రభాత సేవ తోమాల సేవ అర్చన సాయంత్రం స్వామివారి కళ్యాణం డోలోత్సవంపవళింపు సేవ కార్యక్రమాలు జరిగాయి. సుమారు 3000 మంది భక్తులు సామూహికంగా విష్ణు సహస్రనామ పారాయణం చేశారు.

.కార్యక్రమానికి విచ్చేసిన పుష్పగిరి పీఠాధిపతి అభినవొద్దండ విద్యా శంకర భారతి స్వామి తన అనుగ్రహాన్ని భక్తులకు వినిపించారు. విష్ణు సహస్రనామ పారాయణం ప్రాసస్థ గురించి తెలియజేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ రామచంద్ర రావు, కార్పొరేటర్లు శ్రవణ్, గున్నాల సునీత యాదవ్ ,మాజీ కార్పొరేటర్లు జగదీష్ గౌడ్, మంజుల గౌడ్, ఏసీపీ జగన్, ఇన్స్పెక్టర్లు సత్యనారాయణ ,జగదీశ్వర్ రావు ,మండలి రాధాకృష్ణ యాదవ్, విజయ్ కుమార్ దుర్గారాం తదితరులు పాల్గొన్నారు దర్శనం శర్మ వ్యాఖ్యాతగా కార్యక్రమాన్ని నిర్వహించారు

# ఆదివారం రోజున ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్న తాజా మాజీ సర్పంచ్ జక్కు భూమేష్

**- ముందస్తుగా పట్టణ ప్రజలకు ఆడబిడ్డలందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపిన మాజీ సర్పంచ్**



ఖానాపూర్ నియోజకవర్గం,జనవరి 10, (జనసముద్రం న్యూస్): ముందస్తుగా జన్నారం పోనకల్ పట్టణ ప్రజలకు సోదరీమణులందరికీ పొనకల్ మేజర్ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ జక్కు భూమేష్ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ. శుక్రవారం జన్నారం మండల ఈనెల 12న పోనకల్ గ్రామంలోనీ ఓల్డ్ స్లేట్ హైస్కూల్ ఆదివారం రోజున ఉదయం 10 గంటలకు ఆడబిడ్డల కు ముగ్గుల పోటీలు నిర్వహించబడునన్నారు. గ్రామపంచాయతీ పట్టణంలోని ఆడపడుచులు అందరూ అత్యధిక సంఖ్యలో పాల్గొని ముగ్గుల పోటీలను విజయవంతం చేయాలని కోరారు. ముగ్గుల పోటీల్లో గెలిచిన మహిళలకు మొదటి మూడు బహుమతులు అందజేయబడును అన్నారు.

ఈనెల 12న జరిగే సంక్రాంతి ముగ్గుల పోటీల్లో అధిక సంఖ్యలో ఆడపడుచులందరూ పాల్గొని బహుమతులను గెలుచుకొని విజయవంతం చేయాలని, పోనకల్ మేజర్ గ్రామపంచాయతీ తాజా మాజీ సర్పంచ్ జక్కు భూమేష్ కోరారు.

# గీతా విద్యాలయంలో సంక్రాంతి సంబరాలు"

చొప్పదండి(జనసముద్రం న్యూస్):
చొప్పదండి లోని గీతా విద్యాలయంలో ఈరోజు ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఇందులో విద్యార్థినీ, విద్యార్థులు హరిదాసు, గోదాదేవి మరియు సోదమ్మల వేషధారణలో వచ్చి అలరించారు. విద్యార్థినీలు ముగ్గుల పోటీల్లో పాల్గొని సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ గుర్రం ఆనంద రెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి పండుగ మన సంస్కృతిలో ముఖ్యమైన భాగం అని ప్రతి విద్యార్థి మన సంస్కృతి సాంప్రదాయాలు తెలుసుకోవాలనే ఉద్దేశంతో సంబరాలు నిర్వహించామని చెప్పారు.



అనంతరం ఏర్పాటు చేసిన భోగి మంటలు మరియు సాంస్కృతికకార్యక్రమాలుఆహుతులనుఅలరించాయి. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ లింగారావు,



ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు

# మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి జన్మదినం వేడుకలు ఘనంగా





మల్కాజ్గిరి జనసముద్రం న్యూస్ 10:
ఆర్ కే నగర్ సినిపోలీస్ దగ్గర జి ఎన్ వి సతీష్ కుమార్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు జన్మదినం సందర్భంగా ముఖ్య అతిథిగా మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు విచ్చేసి కేక్ కటింగ్ చేసి అన్నదాన కార్యక్రమంను ప్రారంభించడం జరిగింది, ఈ కార్యక్రమంలో నాయకులు బీ బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, బికే శ్రీనివాస్, పిట్టల శ్రీనివాస్, లక్ష్మీకాంత్ రెడ్డి,కన్నా,రాందాస్ సంతోష్ ముదిరాజ్, శోభన్ ముదిరాజ్,యాదగిరి,శ్రీధర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జీడి చరణ్ జీత్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు జీడి సంపత్ గౌడ్,వైనాల ప్రవీణ్, పంజా శ్రీనివాస్ యాదవ్,సత్యమూర్తి,బ్రమయ్య,సత్యనారాయణ, రామ్ చందర్ కన్నెమల్ల నాగరాజు, పిట్టల నాగరాజు, ఆగమయ్య బాలరాజు యాదవ్, పీవీ సత్యనారాయణ,బల్ రాజ్ యాదవ్,అగమయ్యా,దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136,
janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

# నేషనల్ అవార్డు కు ఎంపికైక దైద హర్షిత్




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ జనవరి 10 మానుకోట జిల్లా కేంద్రంలో ఇందిరా నగర్ కాలనికి చెందిన దైద హర్షిత్ తన తండ్రి హరిత మిత్ర అవార్డు గ్రహీత దైద వెంకన్నను ఆదర్శంగా తీసుకొని చిన్న వయసు నుంచే పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేస్తూన్నాడు.వారి ఇంటికి వచ్చిన వారికి మొక్కల పంపిణి చేసే వాడు. తాను 3వ తరగతి చదివే నాటికి 10 వేల మొక్కలు పంపిణి చేశాడు దీనిని గుర్తించిన చైల్డ్ లైన్ జిల్లా అధికారులు దైద హర్షిత్ కు 2020లో చైల్డ్ లైన్ జిల్లా అవార్డుతో సత్కరించారు.పర్యావరణ పరిరక్షణ కోసం పాటు పడుతూనే తననైపుణ్యంతో స్టడి లైట్లు.పడవలు.టువిల్లర్స్.జెసిబి లు తయారు చేస్తూ ఉపాధ్యాయుల అభినందనలు పొందుతున్నాడు. తాను చేస్తున్న సేవలను గుర్తించి I నేను సైతం స్వచ్ఛంధ సేవా సంస్థ వారు ప్రీమియర్ నేషనల్ అవార్డు కు ఎంపిక చేశారాని తెలిపారు. ఈ అవార్డు 11వ తారీఖు శనివారం రోజు తెలంగాణ సారస్వత పరిషత్ ఆడిటోరియం. బోగులకుంట.హైద్రాబాద్ లో అందుకోనున్నారు. ఈ సందర్భంగా హర్షిత్ మాట్లాడుతూ నన్ను ఈ అవార్డుకు ఎంపిక చేసిన సంస్థ పౌండర్ రవి కి కృతజ్ఞతలు తెలిపారు.

# పోగొట్టుకున్న సెల్ ఫోన్ అప్పగింత




జనసముద్రం న్యూస్, జైపూర్ జనవరి 10: పోగొట్టుకున్న సెల్ ఫోన్ ను శుక్రవారం బాధితునికి అప్పగించినట్లు జైపూర్ ఎస్సై జె శ్రీధర్ తెలిపారు. ఎస్సై జె శ్రీధర్ మాట్లాడుతూ జైపూర్ మండలం కిష్టాపూర్ గ్రామానికి చెందిన కొండా వెంకటేష్ అనే వ్యక్తి మూడు నెలల క్రితం సెల్ ఫోన్ పోగొట్టుకోవడంతో బాధితుడు మీ సేవ ద్వారా సి ఈ ఐ ఆర్ యాప్ లో నమోదు చేసుకోవడంతో తిరిగి బాధితునికి ఫోన్ అప్పగించినట్లు ఎవరైనా సెల్ ఫోన్ పోగొట్టుకున్నట్లయితే సి ఈ ఐ ఆర్ యాప్ లో నమోదు చేసుకోవాలని అన్నారు వారి వెంట పోలీస్ సిబ్బంది మజీద్ ఉన్నారు

# ప్రత్యేక పూజలు నిర్వహించిన జిల్లా కాంగ్రెస్ నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్





యాదాద్రి భువనగిరి జిల్లా జనవరి.10,
భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్

బీబీనగర్ మండలం మహాదేవపూర్,రహీంఖాన్ గూడెం గ్రామంలోని వైకుంఠ ఏకాదశి సందర్భంగా శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్,పిఎసిఎస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్ మరియు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల శ్రీవారి దర్శించుకున్న ఎమ్మెల్యే



మల్కాజ్గిరి జనసముద్రం న్యూస్ 10: వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని కుటుంబ సమేతంగా తిరుమల తిరుపతి దేవస్థానంలో శ్రీ వారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి..

ఈ కార్ర్యమంలో మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, సతీమణి మర్రి మమత రెడ్డి, కుమార్తె శ్రేయ రెడ్డి, అల్లుడు ఆదిత్య రెడ్డి, పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు, ముఖ్యంగా మల్కాజిగిరి నియోజక వర్గ ప్రజలందరికీ ఆ స్వామివారి కటాక్షం ఉండాలని అందరికీ సుఖ సంతోషాలు , సిరి సంపదలు ప్రసాదించాలని ఆ స్వామివారిని ప్రార్థించానని తెలిపారు.

# సోషల్ మీడియాకు దూరంగా ఉండాలి



జనసముద్రం న్యూస్, భీమారం జనవరి 10: పాఠశాల విద్యార్థులు సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని భీమారం ఎస్సై కే శ్వేత అన్నారు శుక్రవారం రోజున భీమారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థులకు సంక్రాంతి సెలవుల నేపథ్యంలో సోషల్ మీడియా పై అవగాహన కల్పించారు ముఖ్యంగా బాలికలు సోషల్ మీడియా వాట్సాప్ ఫేస్ బుక్ దూరంగా ఉండాలని ఆకతాయిలు ఇబ్బంది పెడితే 100 నెంబర్ కు డయల్ చేయాలని సైబర్ నేరగాళ్ల ఉచ్చులోపడకుండావిద్యార్థులుఅప్రమత్తంగాఉండాలన్నారు వారి వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు

# ఘనంగా మున్సిపల్ చైర్పర్సన్ పావని జంగయ్య యాదవ్ జన్మదిన వేడుకలు

## – ముఖ్యఅతిథిగా హాజరైన నియోజకవర్గ ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్



మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జనవరి.10) జనసముద్రం న్యూస్ మేడ్చల్ నియోజకవర్గం ఘట్కేసర్ మున్సిపల్ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ జన్మదిన వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్ హాజరై పావని జంగయ్య యాదవ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్,మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మామిళ్ళ ముత్యాలు యాదవ్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘట్కేసర్ మున్సిపల్ చైర్పర్సన్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ నాయకులు



మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జనవరి.10) జనసముద్రం న్యూస్ ఘట్కేసర్ మున్సిపల్ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ జన్మదిన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన ఘట్కేసర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మామిళ్ళ ముత్యాలు యాదవ్,నాయకులు డొంకెని శంకర్ గౌడ్,ముద్దం మల్లేష్ యాదవ్,సంగీతం బద్రి,డొంకెని భాస్కర్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# భారతీయ జనతా పార్టీ బడుగు బలహీన వర్గాల పార్టీ



బోనకల్, మధిర నియోజకవర్గం, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్, శుక్రవారం, జనవరి 10 : భారతీయ జనతా పార్టీ బోనకల్ మండల శాఖ అధ్యక్షురాలుగా తాళ్లూరి మౌనిక సురేష్ ను నియమించారు.

ఈసందర్భంగాతాళ్లూరిమౌనిక సురేష్ మాట్లాడుతూ.

భారతీయ జనతా పార్టీ బోనకల్ మండల శాఖ అధ్యక్షురాలుగా నన్ను నియమించినందుకు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకత్వానికి, ఖమ్మం జిల్లా నాయకత్వానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

అదేవిధంగా భారతీయ జనతా పార్టీ బడుగు బలహీన వర్గాల పార్టీ అనటానికి ప్రత్యక్ష ఉదాహరణగా తన నియామకమే ఒక ఎగ్జాంపుల్ అని, దళిత మహిళనైన నన్ను జాతీయ పార్టీ కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ మండల అధ్యక్షురాలుగా నియమించటం చాలా గర్వకారణంగా ఉందని, ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో భారతీయ జనతా పార్టీ దినదినాభివృద్ధి చెందుతుందని, అదే విధంగా బోనకల్ మండలంలో గ్రామ గ్రామాన ప్రతి పోలింగ్ బూత్ లో కూడా భారతీయ జనతా పార్టీ అభివృద్ధి చెందే విధంగా కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి అండగా ఉంటా :పిట్టల నాగరాజు

**- మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పుట్టినరోజు సందర్భంగా మైనార్టీ కుటుంబానికి పెళ్లి ఖర్చులు నిమిత్తం రూ.10000 ఆర్థిక సాయం**



మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ జనవరి 10: మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మైనంపల్లి హనుమంతరావు జన్మదినం సందర్భంగా... ఆయన అనుచరులు, అభిమానులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.మల్కాజిగిరి నియోజకవర్గం పరిధిలోని వినాయక నగర్ డివిజన్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పిట్టల నాగరాజు ఆధ్వర్యంలో ఒక నిరుపేద కుటుంబానికి పెళ్లి ఖర్చుల నిమిత్తం మైనంపల్లి జన్మదిన సందర్భంగా పదివేల రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది.

ఈ సందర్భంగా పిట్టల నాగరాజు మాట్లాడుతూ ఒకనాయకుడిజన్మదినపదిమందికి ఉపయోగకరంగా ఉండేటట్లు జరుపుకోవడాన్ని పలువురు ప్రజలు అభినందించారు అన్నారు.

నీరు పేదలకు అనునిత్యం అండగా ఉండే మైనంపల్లి హనుమంతరావు ఆయురారోగ్యాలతో జీవించాలని మరిన్ని ఉన్నత పదవులు అధిష్టించాలని పిట్టల నాగరాజు భగవంతుడు ని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో పిఎన్ఆర్ గ్రూప్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# చామల కుమార్ రెడ్డి విమర్శించే స్థాయికి నీకు లేదని హెచ్చరించారు...

## రావుల శ్రీధర్ రెడ్డి అనుచిత వాక్యాలు వెనక్కు తీసుకోవాలి లేదంటే పెద్ద ఎత్తున నిరసన చేపడతాం...



జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి: జాతీయ రహదారి బంగ్లాలో కాంగ్రెస్ పార్టీ పిసిసి నుండి పిసిసి రాష్ట్ర నాయకులు అడ్వకేట్ యుగేందర్ ఆధ్వర్యంలో నిన్న టిఆర్ఎస్ నాయకులు రావుల శ్రీధర్ రెడ్డి భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి పైన అనుచిత వ్యాఖ్యలు చేసిన సందర్భంగా ఈరోజు పత్రిక సమావేశం ఏర్పాటు చేసి మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ అధ్యక్షతన టి పి సి సి ఎస్ సి డిపార్ట్మెంట్ రాష్ట్ర కన్వీనర్ పులిగిల్ల బాలయ్య ఆధ్వర్యంలో యుగంధర్ అడ్వకేట్ భువనగిరి పార్లమెంటు పరిధిలో అభివృద్ధి చేసినటువంటి కార్యక్రమాలను మరియు లోకసభలో అనేక అభివృద్ధి అంశాలపై చర్చించిన ఘనత చామల కిరణ్ కుమార్ రెడ్డి ది అదే రావుల శ్రీధర్ రెడ్డి బిజెపి పార్టీ నుంచి జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎమ్మెల్యే పోటీ చేసినప్పుడు 8000 ఓట్లు కూడా రాలేదు కానీ కేటీఆర్ కేసీఆర్ మెప్పు కోసము తలా తోక లేకుండా మాట్లాడుతున్నాడు ఇప్పటికైనా నీ అనుచిత వ్యాఖ్యలు వెనక్కి తీసుకోకపోతే రావుల శ్రీధర్ రెడ్డి బుద్ధి మార్చుకోవాలి లేదంటే తీవ్రమైన నిరసనతో బుద్ధి చెప్పాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది యుగేందర్ మాట్లాడారు అదేవిధంగా మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జాంగిర్ మాట్లాడుతూ రావుల శ్రీధర్ రెడ్డి చేసినటువంటి అనుచిత వ్యాఖ్యలపై తీవ్రమైన నిరసన వ్యక్తం చేస్తూ భువనగిరి ఎంపీ బోనగిరి రైల్వేస్టేషన్లో రైలు ఆపే సమస్య పైన అదేవిధంగా విజయవాడ మరియు వరంగల్ జాతీయ రహదారులపై ప్రాసెస్ నిర్మించుటకు కేంద్ర ప్రభుత్వంతో అనేక సంప్రదింపులు చేసి ప్రాసెస్ బ్రిడ్జిలను మంజూరు చేయించడం జరిగింది అదేవిధంగా బోనగిరి నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్న యువ నాయకుడు పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి గారికి బేషరతుగా క్షమాపణ చెప్పు అదేవిధంగా నీ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని రావుల శ్రీధర్ రెడ్డి గారిని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పిసిసి డిపార్ట్మెంట్ రాష్ట్ర కన్వీనర్ పులిగిల్ల బాలయ్య కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సిరికొండ శివకుమార్ యూత్ కాంగ్రెస్ నాయకులు సుధాకర్ తదితరులు పత్రిక సమావేశంలో పాల్గొన్నారు.

# పచ్చల కట్ట సోమేశ్వరాలయం నూతన పాలక మండలి ప్రమాణ స్వీకారం పాల్గొన్న ఎంఎల్ఏ కుంభం

## - చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన కొల్లూరి రాజు



జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి: భువనగిరి పట్టణంలోని అతి ప్రాచీన స్వయంభు శ్రీ పచ్చల కట్ట సోమేశ్వర ఆలయం పాలకమండలి నూతన కమిటీ ప్రమాణ స్వీకారం ఈరోజు బోనగిరి శాసనసభ్యులు కుంభమనిల్ కుమార్ రెడ్డి గారి సమక్షంలో జరిగింది ఈ కార్యక్రమంలో ఆలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వారా దర్శన అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి దేవాదాయ శాఖ డివిజన్ ఇన్స్పెక్టర్ మేకల లక్ష్మి నూతన పాలకమండలి సభ్యుల చేత ప్రమాణ స్వీకారం చేయించి అనంతరం చైర్మన్ గా కొల్లూరి రాజు గారి చేత ప్రమాణ స్వీకారం చేయించడం జరిగింది ఆలయ చైర్మన్ గా కొల్లూరి రాజు సభ్యులుగా బచ్చు రాజేంద్రప్రసాద్ సోమ రవీందర్ రెడ్డి నరాల జంగయ్య యాదవ్ కాలియా స్వాతి ఎక్స్ అఫీషియో సభ్యులుగా ఆలయ ప్రధాన పూజారి శ్రీ కప్పగంతుల నాగరాజు శర్మ గారు ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారు నూతన పాలకమండలికి శుభాకాంక్షలు తెలియజేసి ఆలయ అభివృద్ధికి అంకితభావంతో కృషి చేయాలని ఆలయ అభివృద్ధికి తన వంతు బాధ్యతగా అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు , పాలక మండలి సభ్యులు ఎంఎల్ఏ గారిని ఘనంగా సన్మానించడం జరిగింది నూతనంగా బాధ్యతలు చేపట్టిన పాలకమండలి చైర్మన్ మరియు సభ్యులను ఈసందర్భంగా పలువురు సన్మానించి అభినందనలు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది

ఈకార్యక్రమంలోమార్కెట్ కమిటీ చైర్మన్ కానుకుంట్ల రేఖా బాబురావు, మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు,పిసిసిప్రధానకార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి ఆవేస్ చిస్తీ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేష్, నాయకులు దర్గాయి హరిప్రసాద్ ,మంగ ప్రవీణ్ ,గుర్రాల శ్రీనివాస్, దేవరకొండ నరసింహ చారి పిట్టల బాలరాజ్ మచ్చ నరసింహ చల్లగురుగుల రఘుబాబు పడిగల ప్రదీప్ ఎండి మజార్ డాకూరి ప్రకాష్ గ్యాస్ చిన్న కాకునూరి మహేందర్, దర్గా ఈ దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ జిల్లా నాటక సమాజాల సమైక్య ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన కొలుగూరి దేవయ్య



(జనసముద్రం న్యూస్
కరీంనగర్ ప్రతినిధి //జనవరి 10)

హుజూరాబాద్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మేకల తిరుపతి ఆధ్వర్యంలో హుజరాబాద్ పట్టణానికి చెందిన కొలుగూరి దేవయ్య తనదైన శైలిని ప్రదర్శిస్తూ ప్రజలను ఆకర్షింప చేయడంలో దేవయ్య పాత్ర కీలకంగా ఉందన్నారు. నిన్న కరీంనగర్ లో కళాభారతి నందు ఏర్పాటుచేసిన సమావేశంలో దేవయ్యకు కరీంనగర్ జిల్లా నాటక సమాజాల సమైక్య ఉపాధ్యక్షుడిగా ఎన్నుకోవడం సంతోషం అన్నారు. భవిష్యత్తులో నాటక రంగాన్ని మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ పట్టణ అధ్యక్షుడు కాజీపేట శ్రీనివాస్ ,అంబేద్కర్ జయంతోత్సవ కమిటీ అధ్యక్షులు ఎండి ఖాలీద్ హుస్సేన్ ,మహాత్మ జ్యోతిరావు పూలే ఉత్సవ కమిటీ చైర్మన్ ఉప్పు శ్రీనివాస్, జ్యోతిరావు పూలే మాజీ అధ్యక్షుడు కొలిపాక సమ్మయ్య,మట్టెడ ప్రకాష్, మున్ను,జలీల్, అజ్జు, సల్మాన్,తదితరులు పాల్గొని కొలుగోరి దేవయ్యకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# సైనిక్ స్కూల్ రుక్మాపూర్, చింతకుంట గురుకుల గర్ల్స్ రోబోటిక్స్ శిక్షణ విజయవంతంగా ముగింపు

కరీంనగర్(జనసముద్రం న్యూస్):
తేది 10.01.2025 నాడు సోహం అకాడమీ ఆఫ్ హ్యూమన్ఎక్సలెన్స్ఆధ్వర్యంలోనిర్వహిస్తున్న"రోబోటిక్స్ ఇన్ అకాడెమిక్స్" శిక్షణ కార్యక్రమం నేటి రోజున కరీంనగర్ జిల్లా గురుకుల సైనిక్ స్కూల్ బాయ్స్, రుక్మాపూర్ మరియు గురుకుల గర్ల్స్, చింతకుంట పాఠశాలల్లో విజయవంతంగా నిర్వహించబడింది. ఈ పాఠశాలల్లో మొత్తం 235 మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా, విద్యార్థులు రోబోటిక్స్ యొక్క ప్రాథమిక సూత్రాలను నేర్చుకున్నారు. విద్యార్థులందరికీ సర్టిఫికెట్లు మరియు ప్రతి పాఠశాలకు రోబోటిక్స్ కిట్స్ పంపిణీ చేయడం జరిగింది. శిక్షణ తర్వాత విద్యార్థులు ఏడాది పొడవునా ఇన్నోవేషన్ ఛాలెంజ్‌లలో పాల్గొంటారు. దీనితో పాటు, వారు స్థానిక మరియు వార్షిక రోబోటిక్స్ ప్రదర్శనల్లో పాల్గొని తమ ప్రతిభను




చాటుకుంటారు. శిక్షణలో కరీంనగర్ జిల్లా ఎఎస్ఆర్ఆర్, జిడిసి కళాశాల విద్యార్థులు శిక్షకులుగా కీలక పాత్ర పోషించారు. విద్యార్థులు రోబోటిక్స్ ప్రాథమిక సిద్ధాంతాలు, సాంకేతిక పరిజ్ఞానం, ప్రాక్టికల్ ప్రాజెక్టులపై పని చేయడం ద్వారా వారి నైపుణ్యాలను మెరుగుపర్చుకున్నారు. ఈ శిక్షణ కార్యక్రమం విద్యార్థుల్లో సృజనాత్మకతను మరియు కొత్త ఆవిష్కరణల తత్వాన్ని పెంచుతుంది. ఈ కార్యక్రమం ఏఎండీ సీఎస్ మద్దతుతో నిర్వహించబడింది. సోహం అకాడమీ ప్రతినిధులు మాట్లాడుతూ, "రోబోటిక్స్ విద్య ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించి, వారి సమస్య పరిష్కార సామర్థ్యాలను మెరుగుపరచడం మా ప్రధాన లక్ష్యం" అని తెలిపారు.

ఇప్పటివరకు 347 పాఠశాలలు మరియు 56,218 విద్యార్థులు రోబోటిక్స్ శిక్షణ పొందారు. తెలంగాణలో రోబోటిక్స్ విద్యకు మార్గదర్శకంగా నిలుస్తున్న సోహం అకాడమీ విద్యార్థుల అభివృద్ధికి నూతనఅవకాశాలను అందిస్తోంది

ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జి. కాళహస్తి, శ్రీనివాస్ ఎస్పివి, జెవిపి ప్రమోద్ రాజు, మహేష్ మెంటర్ టీచర్, సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు

# నవాబుపేటలో ఉత్సాహంగా ఉల్లాసంగా ప్రారంభమైన క్రికెట్ పోటీలు.

- ప్రీమియర్ లీగ్ సీజన్ 5క్రికెట్ పోటీలను విజయవంతం చేయాలి...
- బహుమతి దాతలు అందించిన ఇనుగల శ్రీనివాస్ రెడ్డి, ,రవీందర్ రెడ్డి...

(జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి// జనవరి 10,చిగురుమామిడి)
సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ప్రతి సంవత్సరం నిర్వహించే క్రికెట్ పోటీల్లో యువత ఉత్సాహంగా పాల్గొని రాష్ట్రస్థాయిలో రాణించాలని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు,అపోలో టైర్స్ డీలర్ శ్రీనివాస్ రెడ్డి,సింగిల్ విండో డైరెక్టర్ కూతురురవీందర్‌రెడ్డిలుక్రీడాకారులకుపిలుపునిచ్చారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామంలో ప్రీమియర్ లీగ్ సీజన్ 5క్రికెట్ పోటీలు ఉత్సాహంగా ఉల్లాసంగా శుక్రవారంనుండి ప్రారంభమయ్యాయి.

ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి, రవీందర్ రెడ్డిలు



మాట్లాడుతూ క్రీడలు శారీరక దృఢత్వానికి,మానసిక ప్రశాంతతకు ఎంతగానో దోహదపడుతాయని చెప్పారు. నిత్యజీవితంలో ప్రతి ఒక్కరూ క్రీడల్లో పాల్గొంటే ఆరోగ్యాలను కాపాడుకోవచ్చని చెప్పారు. నిత్యం ఫోన్లతో కుస్తీ పడుతూ, ఆన్లైన్ గేమ్ లు ఆడుతూఎన్నోఇబ్బందులుపడుతున్నారనిపేర్కొన్నారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, ఓటమితో కుంగిపోకుండా గెలుపు కోసం ప్రయత్నించాలని శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

శాంతియుత వాతావరణంలో ప్రతి సంవత్సరం లాగే ఈసారి కూడా క్రీడలను విజయవంతం చేయాలనివారుకోరారు.క్రికెట్‌పోటీలనుభవిష్యత్తులో మరింత ఘనంగానిర్వహించి క్రీడాకారులను ప్రోత్సహిస్తామని చెప్పారు.

ఈ కార్యక్రమంలో బహుమతులు అందజేసిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి,సింగిల్ విండో డైరెక్టర్ కూతురు రవీందర్ రెడ్డి, ఆర్గనైజర్లు బుర్ర శ్రీనివాస్ గౌడ్, బత్తిని సురేందర్ గౌడ్, బోయిని వేణుగోపాల్, బోయిని శ్రీనివాస్, బోయిని సాగర్, ఠాగూర్ రాణా ప్రతాప్ సింగ్, గొట్టే రఘుబాబు, బోల్లి శ్రీకాంత్, దాతలు ఠాగూర్ రానా ప్రతాప్ సింగ్,దేవసాని కిరణ్ కుమార్ రెడ్డి, గూళ్ల రాజు, బోయిని వంశీకృష్ణ,మహమ్మద్ షాబుద్దీన్, నాయకులు ఠాగూర్‌నరేందర్‌సింగ్,రాణాప్రతాప్‌సింగ్,తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ గోధ సమేత వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న మేడ్చల్ కాంగ్రెస్ ఇంచార్జ్ తోటకూర వజ్రష్ యాదవ్

## –దేవస్థాన నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొన్న వజ్రేష్ యాదవ్

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జనవరి.10) జనసముద్రం న్యూస్ పోచారం మున్సిపాలిటీలోని యంనంపేట గ్రామంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా శ్రీ శ్రీ గోధ సమేత వెంకటేశ్వర స్వామి మరియు శ్రీ రంగనాయక స్వామి వారిని దర్శించుకొని అనంతరం దేవస్థానానికి నూతన కమిటీని ఎన్నుకోబడిన తరుణంలో చైర్మన్ గా నర్రి మంజుల మరియు డైరెక్టర్లు గా జరిగిన ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో పాల్గొన్న మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రెష్ యాదవ్.ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాలగోని వెంకటేష్ గౌడ్,




నాయకులు నర్రి శ్రీశైలం యాదవ్,పోచారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.







# సూర్య దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన బొక్క జైపాల్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా జనవరి.10, భువనగిరి నియోజకవర్గం ప్రతినిధి: జనసముద్రం న్యూస్
బీబీనగర్ మండల కేంద్రంలో సూర్య దినపత్రిక (2025) క్యాలెండర్ బీబీనగర్ మండల మాజీ రైతుబంధు సమితి కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది.క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో బీబీనగర్ మండల సూర్య రిపోర్టర్ నెల్లుట్ల శ్రీశైలం,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కొలను దేవేందర్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి,బిఆర్ఎస్వి జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కి నగేష్,మునుకుంట్ల సత్యనారాయణ గౌడ్,బొడ్డు



వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# అక్షయ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ముందస్తు సంక్రాంతి వేడుకలు

చొప్పదండి(జనసముద్రం న్యూస్):
మండలంలోని ఆర్నకొండ అక్షయ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో శుక్రవారం ముందస్తుగా సంక్రాంతి వేడుకలను, అబ్బురపరిచేలా సంబరాలు చేసుకున్నారు.

ఈ సందర్భంగా పాఠశాలలో తెలంగాణ సాంప్రదాయ బద్ధంగా విద్యార్థులు ముగ్గులు వేసి, గొబ్బెమ్మలతో, పలువురుని ఆకట్టుకున్నారు. ముగ్గుల పోటీల్లో గెలిచిన విద్యార్థిని, విద్యార్థులకు ఉపాధ్యాయులకు బహుమతులను ప్రధానం చేశారు.కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తమ్మడికనకరాజు,ప్రిన్సిపాల్‌తమ్మడిశ్రీమతి,ఉపాధ్యాయు




రాలు, విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ముఫ్తి ఉల్ ఉలూం మదర్స ప్రారంభం



జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి
యాదగిరిగుట్ట లో ముఫ్తి ఉల్ ఉలూం మదర్స ప్రారంభం కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమం లో ముఖ్య అతిగా ప్రభుత్వ విప్ బిర్లా ఇలయ్య మరియు గ్రంధాలయం చైర్మన్ అవైస్ చిస్తీ పాల్గున్ని ప్రారంభించారు ఈ సందర్భంగా బీర్ల ఐలా గారు మాట్లాడుతూ విద్యార్థులు ఆధ్యాత్మికంగా కూడ ముందుకు రావాలి అని పిలుపు ఇచ్చారు ఈ కార్యక్రమం లో ఎండీ తాహిర్ అలీ. అక్తర్ సబ్. RA. ఇమ్రాన్. ఎండీ. అతిఫ్ సహాబ్. షైక్ ఆఫ్జాల్. ఎండీ. అ్గర్ అలీ సహాబ్ తదితరులు పాల్గున్నారు.

# జిల్లా కలెక్టరేట్ లో వడ్డే ఓబన్న జయంతి వేడుకలు.

## వేడుకల ఏర్పాటుపై జిల్లా బి.సి వెల్ఫేర్ ఆఫీసర్ తో చర్చిస్తున్న కులసంఘనేతలు.

రాయచోటి, జనసముద్రం న్యూస్ జనవరి 10
మొదటితరం స్వాతంత్ర్య సమరయోధుడు,రేనాటియుద్ధవీరుడు వడ్డేఓబన్న జయంతి జనవరి 11 ను రాష్ట్ర పండుగగా ప్రభుత్వం అధికారికంగా ప్రతియేటా నిర్వహించాలని జీ.వో యం.యస్ నెం.5 ను విడుదల చేయడంపై కలసంఘం నేతలు ఆనందం వ్యక్తం చేశారు. గురువారం రోజున అందు కు సంబంధించిన జి.ఒ ను ఆయా జిల్లాల కలెక్టర్లతోబాటు సంబంధిత శాఖాధిపతులకు గవ ర్నర్ ఆదేశా నుసారం ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్.సు రేష్ కుమార్ పేరుమీద రాష్ట్ర ప్రభుత్వం జి.ఒ విడు దల చేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వడ్డెర్ల పౌరుషా నికి పోరాటానికి సాహసానికి చిహ్నా మైన వడ్డే ఓబ న్న జయంతిని జనవరి నెల 11న జరుపుకోవాలని గెజిట్ లో పొందుపరచడం ద్వారా వడ్డెర్లను గుర్తించి గౌరవించిట్లుగా వారు ఆనందం వ్యక్తంచేశారు.వేడుకలను రాయచోటి జిల్లా కలెక్టర్



కార్యాల యంలో ఉదయం 10 గంటలకు ఏర్పాటు చేస్తున్నట్లు బి.సి వెల్ఫేర్ ఆఫీసర్ కె.సురేష్ బాబు అందు బాటులోని కలసంఘం నాయకు లతో చర్చించి,ఆహ్వానం చేశారు. మరో తెలుగు రాష్ట్రమైన తెలంగా ణ ప్రభుత్వంకూడా ఇదే అంశంపై గతనెలలోనే జి.వొ విడు దలచేసిన విషయం అందరికీ తెలిసిందే!.

# వైకుంఠ ఏకాదశి పర్వదినం శుభాకాంక్షలు తెలిపిన టీడీపీ ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లిండ్ల మహేష్

రామాపురం ,జనసముద్రం న్యూస్ జనవరి ,10
వైకుంఠ ఏకాదశి పర్వదినం ముక్తిదాయకమని పిల్లిండ్ల మహేష్ అన్నారు.
శ్రీ వెంకటేశ్వర స్వామి మహా విష్ణు ,కరుణా కటాక్షాలతో ప్రజలందరూ సుభిక్షంగా, సంతోషంగా ఉండాలని ఆయనఆకాంక్షించారు. అనంతరం కాంబారాయునికొండ పైన మహా విష్ణు ఆలయంలో టీడీపీ ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లిండ్ల మహేష్ సతీమణి స్వాతి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికీ ఆలయ పూజారి వారికీ తీర్ధ ప్రసాదలు అందజెశారు.



# ప్రగడవరం పంచాయతీ ఆఫీసులో బట్టల పంపిణీ



జనసముద్రం న్యూస్ జనవరి ,10
మంజీర గళం: ప్రతినిధి చింతలపూడి.
ఏలూరు జిల్లా చింతలపూడి మండలం ప్రగడవరంలో ది, 10/01/2025న సంక్రాంతి సందర్భంగా ప్రగడవరం గ్రామపంచాయతీలో సర్పంచ్, తొమ్మండ్రు భూపతిరావు గారి అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శి గ్రేడ్ 1 బి. వసంత వాణి ప్రసాద్ గారి ఆధ్వర్యంలో స్వీపర్లు, క్లాప్ మిత్రులు, పంపు ఆపరేటర్లు గా ప్రగడవరం గ్రామపంచాయతీలో పనిచేస్తున్న వారందరికీ కొత్త బట్టలు పెట్టి సత్కరించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్, ఎస్ కే, సత్తార్, సిబ్బంది, రవి, రఘురాజ్ పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram